


www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

శనివారం | 18-1-2025 | పేజీలు: 10 + 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 17

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంతరుతువు, పుష్యమాసం, బహుళపక్షం; తిథి: పంచమి పూర్తి; నక్షత్రం: పుబ్బ మ. 2.51 తదుపరి ఉత్తర; వర్జ్యం: రా. 10.50-12.37; దుర్ముహూర్తం: ఉ. 6.52-8.21; అమృతఘడియలు: ఉ. 7.53-9.37; రాహుకాలం: ఉ. 9.30-10.30; సూర్యోదయం:6.52; సూర్యాస్తమయం: 5.58 | శ్రీకాకుళం

Srikakulam | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru






29వ వర్ధంతి
నా పరిపూర్ణ, పరిశుద్ధ హృదయంతో..
నిను కొల్చు భాగ్యం ఇంకెప్పుడూ..
ప్రభూ... ఈ జన్మకూ...
BOMMARILLU
ఆయన వీరాభిమాని
"బొమ్మరిల్లు వారి"సంస్థ అధినేత
వై.వి.ఎస్. చౌదరి


SITHARA ENTERTAINMENTS
SRIKARA STUDIOS
FORTUNE FOUR CINEMAS
KING OF SANKRANTI
A BOBBY KOLLI FILM
డాకు మహారాజ్
SURYADEVARA NAGA VAMSI SAI SOUJANYA
A THAMAN S MUSICAL
ADITYA MUSIC


MAHAAKAAL PICTURES
TRAILER OUT NOW
IN CINEMAS FROM
24th JAN
హత్య
DIRECTOR SRIVIDYA BASAWA PRODUCER S PRASHANTH REDDY
D.O.P ABHIRAJ NAIR MUSIC DIRECTOR NARESH KUMARAN P EDITOR ANIL KUMAR P
COLORIST K VISHNUVARDHAN SFX SYNC CINEMA MIXING ENGG ARAVIND MENON
ART DIRECTOR S PRASHANTH REDDY EP S SRIKANTH REDDY PUBLICITY DESIGN ARKO


GOKULAM GOPALAN
SREE GOKULAM MOVIES
RAGAM MOVIES
MOVIE MAXX
SREENIWAAS MANDALA
SVM
SRI VEDAKSHARA MOVIES
CHINTHAPALLI RAMARAO
TOVINO THOMAS
IDENTITY
తెలుగులో
2025 లో విడుదలైన తొలి మలయాళ సూపర్ హిట్ చిత్రం 40 కోట్లు వసూలు చేసి తెలుగులో యాక్షన్ థ్రిల్లర్ మూవీగా విడుదలవుతోంది.
WRITTEN & DIRECTED BY AKHIL PAUL – ANAS KHAN
PRODUCER RAJU MALLIATH DR ROY C J
24TH JAN 2025


SMT. ANITHA PRESENTS
SRI VENKATESWARA CREATIONS
GLOBAL STAR
RAM CHARAN
ZEE STUDIOS
DIL RAJU PRODUCTION
SANKRANTI BLOCKBUSTER
SHANKAR'S
GAME CHANGER
PRODUCED BY RAJU - SHIRISH
A THAMAN S MUSICAL
TELUGU - TAMIL - HINDI - KANNADA - MALAYALAM
NOW IN CINEMAS


DIL RAJU PRESENTS
SRI VENKATESWARA CREATIONS
BLOCKBUSTER PONGALUU
సంక్రాంతికి వస్తున్నాం
AN ANIL RAVIPUDI FILM
PRODUCER SHIRISH
T-SERIES

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI



నేటితో దేహదారుఢ్య పరీక్షలు పూర్తి

ఎచ్చెర్ల, జనవరి 17(ఆంధ్రజ్యోతి): కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియలో భాగంగా ఎచ్చెర్ల సాయుధ పోలీసు మైదానంలో గత నెల 30 నుంచి నిర్వహిస్తున్న దేహదారుఢ్య పరీక్షలు శనివారంతో ముగియనున్నాయి. శుక్రవారం ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రక్రియకు 709 మందికిగానూ 479 మంది హాజరయ్యారు. వీరిలో 327 మంది అర్హత సాధించారు.

హుద్‌హుద్ ఇళ్లకు మోక్షమెప్పుడు?

- ఆరేళ్లుగా లబ్ధిదారుల ఎదురుచూపు
- నిర్మాణాలు పూర్తయినా కేటాయించని వైనం
- కానరాని మౌలిక సదుపాయాలు
- అసాంఘిక కార్యక్రమాలకు నెలవుగా బ్లాకులు



టెక్కలిలో హుద్‌హుద్ కాలనీ

హుద్‌హుద్ ఇళ్ల కేటాయింపులో నిర్లక్ష్యం కారణంగా లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాలోని టెక్కలి, పలాస నియోజకవర్గాల్లో 390 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 2019 నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేశారు. కానీ తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. ఇంతలో సార్వత్రిక ఎన్నికలు సమీపించడంతో లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపు ప్రక్రియ నిలిచిపోయింది. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆరేళ్లుగా తమకు ఎదురుచూపులు తప్పడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వమైనా స్పందించి తమకు ఇళ్లను కేటాయించి.. మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.

టెక్కలి, జనవరి 17(ఆంధ్రజ్యోతి): హుద్‌హుద్ ఇళ్ల కోసం లబ్ధిదారులు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. నిర్మాణాలు పూర్తయినా ఇళ్లు కేటాయించకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. 2014లో హుద్‌హుద్ తుఫాన్ విలయం సృష్టించింది. తుఫాన్ బీభత్సానికి చాలామంది ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులుగా మారారు. అలాగే టెక్కలిలో రోడ్ల విస్తరణ సమయంలో మరికొంతమంది ఇళ్లు కోల్పోయారు. వీరందరి కోసం అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. టెక్కలిలోని గోపినాథపురం సమీపాన కంకరబందలో 192 ఇళ్ల నిర్మాణానికిగానూ.. 2016 ఏప్రిల్ 14న అప్పటి కార్మికశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శంకుస్థాపన చేశారు. రూ.9.24 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. ఇళ్ల నిర్మాణానికి రూ.7.68 కోట్లు, కాలనీలో మౌలిక సదుపాయాల కోసం రూ.1.53కోట్లు కేటాయించారు. ఒక్కో ఇంటికి రూ.3.98లక్షలు చొప్పున గృహనిర్మాణ శాఖ నిధులు కేటాయించింది. నిర్మాణాలు (మిగతా 2వ పేజీలో..)

తాగునీటికి అవస్థలు



నేను దివ్యాంగురాలిని. నాకు హుద్‌హుద్ ఇల్లు కేటాయించడంతో ఎంతో సంబరపడ్డాను. తీరా ఇంటికి వెళ్లే సరికి తాగునీటి సౌకర్యం లేదు. రోజూ కూలీల ద్వారా తాగునీటిని, ఇంటికి అవసరమైన నీటిని తెప్పిస్తున్నాను.

- పి.మంగమ్మ, టెక్కలి

విద్యుత్ సౌకర్యం లేదు



నాకు హుద్‌హుద్ ఇల్లు ఇచ్చారనే తృప్తి లేదు. ఏడాదిగా కరెంటు లేక చీకటిలో మగ్గుతున్నాం. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు.

- కె.అప్పయ్య, టెక్కలి

లబ్ధిదారులకు ఇవ్వరా?

పలాస, జనవరి 17(ఆంధ్రజ్యోతి): హుద్‌హుద్ గృహాలు లబ్ధిదారులకు మరి ఇవ్వరా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టీడీపీ హయాంలో రూ.4.50 కోట్ల వ్యయంతో పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధి సూదికొండకాలనీ శివారులో 2016లో హుద్‌హుద్ గృహాలకు బీజం పడింది. రెండేళ్లలో మొత్తం 198గృహాలు రెండంతస్తుల రీతిలో నిర్మించారు. అంతర్గత రహదారులు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాల్సి ఉంది. ఈ క్రమంలో లబ్ధిదారుల ఎంపిక, గృహ నిర్మాణాల ప్రారంభం కూడా జరిగిపోయింది. ప్రభుత్వం మారిన తరువాత వాటి పరిస్థితి తారుమారైంది. 2019లో ఎన్నికల కోడ్ కారణంగా లబ్ధిదారులకు గృహాలు కేటాయించలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ ప్రక్రియ మరింత జాప్యం చేశారు. టీడీపీ హయాంలో లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, తామే సరిదిద్ది ప్రారంభిస్తామని హామీలు ఇచ్చిన వైసీపీ నాయకులు చెప్పుకొచ్చారు. కానీ, ఆరేళ్లుగా గృహప్రవేశాలు జరగక మొత్తం ఇళ్లన్నీ పాడయ్యాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో.. లబ్ధిదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.



పలాసలో హుద్‌హుద్ గృహ సముదాయం

- ఇదిలా ఉండగా ప్రస్తుతం హుద్‌హుద్ గృహాలు ప్రారంభించినా మొదటి నుంచి పనులు చేపట్టాల్సి ఉంది. తాగునీరు, విద్యుత్, రోడ్లు, కాలువలు, గృహాల్లో తలుపులు, కిటీకీలు, మరుగుదొడ్లు, ఫ్లోరింగ్ మొత్తం కొత్తగా వేయాల్సి ఉంది. దీనికి సంబంధించిన పనులు చేయాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో రూ.2 కోట్లు వెచ్చించాల్సి ఉంది. ప్రస్తుతం ఈ గృహాలు వినియోగం లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారాయి. స్థానికులు కొంతమంది బహిర్భూమిగా ఈ గృహాలను వినియోగిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరమ్మతులు చేసి హుద్‌హుద్ గృహాలను లబ్ధిదారులకు అప్పగించాలని స్థానికులు కోరుతున్నారు.



శ్రీకూర్మనాథుడి సన్నిధిలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్‌కుమార్, జస్టిస్ లక్ష్మణ, జస్టిస్ శ్రీనివాసరావు తదితరులు

కూర్మనాథుడు, ఆదిత్యుడ్ని దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు

అరసవల్లి/ గార, జనవరి 17(ఆంధ్రజ్యోతి): అరసవల్లిలోని ఆదిత్యుడ్ని, గార మండలం శ్రీకూర్మంలోని కూర్మనాథుడిని తెలంగాణ హైకోర్టు జడ్జిలు జస్టిస్ టి.వినోద్‌కుమార్, జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ జె.శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. వారికి అరసవల్లిలో ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ స్వాగతం పలుకగా, అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. స్వామివారి జ్ఞాపికను ఈవో వై.భద్రాజీ అందజేశారు. అలాగే శ్రీకూర్మంలో ఈవో జి.గురునాథరావు, ప్రధాన అర్చకులు సీతారామ నరసింహాచార్యులు, ఇతర అర్చకులు వారికి స్వాగతం పలికారు. స్వామి ప్రసాదాన్ని, చిత్ర పటాన్ని ఈవో గురునాథరావు.. వారికి అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ సబ్‌జడ్జి జస్టిస్ యుగంధర్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి సన్యాసినాయుడు, ఆలయ సూపరింటెండెంట్ కనకరాజు, అర్చకులు ఇప్పిలి రంజిత్ శర్మ పాల్గొన్నారు.



అరసవల్లి ఆదిత్యుడి సన్నిధిలో..

పండగకు తగ్గిన మద్యం విక్రయాలు

- గతేడాదితో పోల్చితే తక్కువే



శ్రీకాకుళం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): పండగ అంటేనే సందడి. అత్యధిక మంది మందుబాబులు ఎదురుచూసేది పండగ రోజుల కోసమే. ఏటా పండగ సీజన్‌లో మద్యం విక్రయాలు గణనీయంగా పెరుగుతాయి. కానీ ఈ ఏడాది మాత్రం పండగకు మద్యం హవా తగ్గింది. జిల్లాలో గతేడాదితో పోల్చితే ఈసారి మద్యం విక్రయాలు తగ్గాయి. రేట్లు తగ్గింపుతో ఆదాయంలోనూ తేడా వచ్చింది. పండగకు ముందుగానే కొంతమంది మద్యం కొనుగోలు చేసి సిద్ధం చేసుకున్నారు.

- గతేడాది కంటే 33.28 శాతం తగ్గుదల..

గతేడాది జనవరి 13 నుంచి 16 వరకు.. 34,946 కేసుల ఐఎంఎల్ మద్యం, 11,228 బీరు కేసులు విక్రయించారు. వీటి మొత్తం విలువ రూ.26.65 కోట్లు. ఈ ఏడాది జనవరి 13 నుంచి 16 వరకు 24,597 ఐఎంఎల్ మద్యం కేసులు, 7,114 బీరు కేసులు విక్రయించారు. వీటి విలువ రూ. 17.78 కోట్లు మాత్రమే. మొత్తం - 33.28 శాతం విక్రయాలు తగ్గిపోయాయి.

- 16 రోజుల విక్రయాలు బాగానే..

గతేడాది.. జనవరిలో 1 నుంచి 16 వరకు కంటే ఈ ఏడాది జనవరి ఒకటి నుంచి 16 వరకు విక్రయాలు బాగానే ఉన్నాయి. ఆదాయంలో మాత్రం స్వల్పంగా (మిగతా 3వ పేజీలో..)

కుక్క.. పిల్లి.. పక్షి! వీటితోనే ఆనందం

- జిల్లాలో పెరుగుతున్న పక్షులు, జంతువుల పెంపకం

2 లో

విద్యార్థులకు ఏదీ ప్ర'యోగం'?

- పాఠశాలల్లో రసాయనాలు, పరికరాల కొరత

మినీ గోకులాలతో ఉపాధి

- ప్రభుత్వ నిర్ణయంపై పాడి రైతుల్లో ఆనందం

4 లో



బాడాం గ్రామంలో చెరువు గట్టుపై నిల్వ చేసిన ధాన్యం బస్తాలు

ధాన్యం కొనేదెవరు?

- జిల్లాలో మందగించిన కొనుగోలు ప్రక్రియ
- కల్లాలు, రోడ్లు, చెత్తసంపద కేంద్రాల్లో నిల్వలు
- ట్రక్ షీట్ రాక అన్నదాతల ఆందోళన
- దళారులను ఆశ్రయిస్తున్న రైతులు



నరసన్నపేట మండలం ముద్దాడపేటలోని చెత్త సంపద కేంద్రంలో రైతులు నిల్వ ఉంచిన ధాన్యం బస్తాలు ఇవి. ప్రభుత్వ కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ మందగించడంతో.. రైతులు ఇక్కడ ధాన్యాన్ని భద్రపరిచారు. ఈ మార్గంలో చోడవరం వరకూ ఎక్కడికక్కడ ధాన్యం బస్తాలు దర్శనమిస్తున్నాయి. బాడాం, తోటాడ, పోతయ్యవలస, సుందరాపురం, చెన్నాపురం తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు నిలిచిపోవడంతో రోడ్లు, కల్లాల్లో ధాన్యం బస్తాలు ఉన్నాయి. ట్రక్ షీట్ రాక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం కొనుగోలుదారుల కోసం ఎదురుచూస్తూ.. దళారీలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా వారు దోపిడీకి పాల్పడుతున్నారు.

నరసన్నపేట, జనవరి 17(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ధాన్యం కొనుగోలు పక్రియ మందగించింది. దీంతో కల్లాలు, రోడ్లమీద ధాన్యం బస్తాలు దర్శనమిస్తున్నాయి. జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 3.60 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. సుమారు 8.17 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. ప్రభుత్వం జిల్లాలో ఈ ఏడాది 4.90 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేందుకు లక్ష్యం నిర్దేశించింది. ఇప్పటివరకు 3.90లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ప్రస్తుతం తుంపర భూముల్లో వరికుప్పలను నూర్పులు చేస్తున్నారు. ధాన్యం ఇంటికి తీసుకొస్తున్నారు. కాగా.. వాటిని విక్రయించేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం పూర్తయిందని, ధాన్యం కొనుగోలుకు సాంకేతిక ఇబ్బందులు వస్తున్నాయని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు. దీంతో వేలాది టన్నుల ధాన్యాన్ని రైతులు కల్లాలు, రోడ్లు, చెత్తసంపద కేంద్రాల్లో కూడా నిల్వ చేస్తున్నారు. నరసన్నపేట, గార, శ్రీకాకుళం రూరల్, పోలాకి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, నందిగాం, టెక్కలి, జలుమూరు తదితర మండలాల్లో 30 శాతం మేరకు ధాన్యం రైతులు కల్లాలు, పొలాల్లో ఉన్నాయి. ట్రక్ షీట్లు రాకపోవడంతో కేంద్రాల చుట్టూ తిరుగుతున్నా.. ధాన్యం కొనుగోలు చేయడం (మిగతా 2వ పేజీలో..)

అసలు కారణం ఇదే

ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని సీఎంఆర్ పద్ధతిలో మిల్లర్ల నుంచి బియ్యం సేకరిస్తుంది. ఆ బియ్యాన్ని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌సీఐ)కు ఇవ్వాలి. నిర్ణీత లక్ష్యం మేరకు ఎఫ్‌సీఐకు బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తే.. కేంద్రంనిధులు విడుదల చేస్తుంది. రాష్ట్రంలో ఎఫ్‌సీఐకు నిర్దేశిత లక్ష్యం మేరకు ఇంకా చెల్లించకపోవడంతో ధాన్యం కొనుగోలు జాప్యమవుతోందని అధికారులు చెబుతున్నారు. అలాగే వాహనాలకు జీపీఎస్ విధానం అమలు చేయడంతో సాంకేతిక సమస్యలు మూలంగా ధాన్యం కొనుగోలు మందగించినట్టు వెల్లడించారు.

సముద్రంలో యువకుడి గల్లంతు

- స్నానం చేస్తుండగా అలల ఉధృతికి కొట్టుకుపోయి..



తరుణ్ (ఫైల్)

వివరాలు సేకరిస్తున్న పోలీసులు

వజ్రపుకొత్తూరు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఇంటర్ చదువుతున్న ఆ యువకుడు.. సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో సరదాగా చేసుకున్నాడు. శుక్రవారం మిత్రులతో కలిసి సముద్ర తీరానికి వెళ్లాడు. స్నానం చేసేందుకు నీటిలోకి దిగగా.. అలల తాకిడికి కొట్టుకుపోయాడు. పోలీసులు, గజ ఈతగాళ్లు గాలిస్తున్నా ఆ యువకుడి ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. వజ్రపుకొత్తూరుకు చెందిన జంగం తరుణ్ (16).. కాశీబుగ్గలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులు కావడంతో శుక్రవారం మిత్రులతో కలిసి వజ్రపుకొత్తూరు సముద్ర తీరానికి వెళ్లాడు. సముద్రంలో దిగి స్నానం చేస్తుండగా అలల ఉధృతికి కొట్టుకుపోయాడు. తోటి స్నేహితులు కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. గ్రామస్థులు తీరానికి చేరుకుని స్థానిక మత్స్యకారుల సహాయంతో సముద్రంలో గాలించారు. మరోవైపు వజ్రపుకొత్తూరు, భావనపాడు మెరైన్ పోలీసులు కూడా ఘటన స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్లతో గాలించినా తరుణ్ ఆచూకీ లభించలేదు. దీంతో తల్లిదండ్రులు హేమంత్, తులసీ కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు శివ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. హేమంత్ కూడా ప్రైవేటు ఉద్యోగం చేసి చిన్న కుమారుడు తరుణ్‌ను చదివిస్తున్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని వజ్రపుకొత్తూరు ఎస్ఐ బి.నిహార్ తెలిపారు.



జైలు పరిసరాలను పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి జేఏ మౌలానా, కలెక్టర్, ఎస్పీ

జైళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి

- జిల్లా ప్రధాన న్యాయాధికారి జునైద్ అహ్మద్ మౌలానా

3 లో

కుక్క.. పిల్లి.. పక్షి!

వీటితోనే ఆనందం

- పెరుగుతున్న పక్షులు, జంతువుల పెంపకం
- ఒత్తిడిని దూరం చేసేందుకు సాయం
- రంగురంగుల చేపలతో ఇళ్లల్లో సందడి
- జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్న నిపుణులు





రణస్థలం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కాలంలో పల్లెల్లో జంతువులు పెంచే సంస్కృతి పెరిగింది. అధిక శాతం ఇళ్లల్లో కుక్కల పెంపకం కనిపిస్తోంది. కుందేళ్లు, పావురాలు, చిలుకలు, చివరకు పిల్లులను సైతం పెంచుతున్నారు. ఒంటరితనాన్ని దూరం చేసుకోవడానికి వాటిని పెంచుతున్న వారూ ఉన్నారు. విద్య, ఉపాధి కోసం పిల్లలు సుదూర ప్రాంతాలకు వెళితే... ఒంటరితనంతో గడిపే తల్లిదండ్రులు పక్షులు, జంతువులను మచ్చిక చేసుకుంటున్నారు. ఒకప్పుడు పట్టణ ప్రాంతాలకే పరిమితమైన వీటి పెంపకం.. ఇప్పుడు పల్లెలకు పాకింది. ప్రస్తుతం పెట్స్ ట్రెండ్ ఎంతలా కొనసాగుతోందంటే పుట్టిన రోజు, పెళ్లి రోజుల బహుమతులుగా కుక్క పిల్లలనూ ఇచ్చే సంస్కృతి ప్రారంభమైంది.

భారీగా ఖర్చు

నచ్చిన కుక్కను సొంతం చేసుకునేందుకు రూ.వేలు, రూ.లక్షలు ఖర్చు చేసేందుకూ కొందరు వెనుకడుగు వేయడం లేదు. శునకాల పెంపకానికి నెలకు సగటున రూ.10 వేలు ఖర్చు చేస్తున్న వారూ ఉంటున్నారు. చిన్న కుక్క పిల్లలైతే రూ.3 వేల వరకు ఖర్చవుతుందని పెంపకందారులు చెబుతున్నారు. చిన్న పిల్లలకు మాదిరిగా సెరిలాక్, పాల రూపంలో పౌష్టికాహారం అందించాలి. సాధారణంగా కుక్కలు మాంసాహారం తింటాయి. అదే సమయంలో శాకాహారం తినేవీ ఉన్నాయి. సమతుల ఆహారం అందిస్తే వాటి ఎదుగుదల బాగుంటుందని పశు వైద్య నిపుణులు చెబుతున్నారు. కుక్కల ఆహారంలో కోడిగుడ్లు, చికెన్, మటన్‌తో పాటు గ్రీన్ వెజిటబుల్స్, క్యారెట్, పంప్కిన్స్ తప్పనిసరి అని సూచిస్తున్నారు. విటమిన్లు, మినరల్స్, కార్బోహైడ్రేట్లతో కూడిన ఆహారం వాటి ఎదుగుదలకు అవసరమని చెబుతున్నారు.

పక్షుల కిలకిలారావాలు

పల్లెల్లోని అనేక ఇళ్లు పక్షుల కిలాకిలారావాలతో సందడిగా మారుతున్నాయి. అవి ఇళ్లలో తిరుగుతుంటే మురిసిపోతుంటారు. ప్రస్తుతం చాలా ఇళ్లలో పావురాలు, మైనాలు, రామచిలుకలు, లవ్‌బర్డ్స్ దర్శనమిస్తున్నాయి. శ్రీకాకుళం నగరంతో పాటు అన్ని ముఖ్య పట్టణాల్లో రంగురంగుల పక్షుల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. వీటి కోసం ప్రత్యేకంగా స్టోర్‌లు వెలుస్తున్నాయి. పక్షుల రకాలను బట్టి ధర ఉంటోంది. వీటి పెంపకానికి అయ్యే ఖర్చు కూడా అధికమే. వీటి పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మంచినీటిని నిత్యం అందుబాటులో ఉంచాలి. విత్తనాల గింజలు, పండ్లు, కూరగాయలను సమయానుకూలంగా అందించాలి. ఆడ పక్షులకు కాల్షియంతో కూడిన ఆహారం పెట్టాలి. ఉడికించిన గుడ్డు, రొట్టె ముక్కలు, దుమ్ములు పెట్టాలి. అన్నింటికీ మించి అవి సంచరించే ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలి. విశాలంగా ఉండే బోనులు ఏర్పాటు చేయాలి. వాటిని ఒంటరిగా ఉంచడం శ్రేయస్కరం కాదని నిపుణులు సూచిస్తున్నారు.



లావేరు మండలం వేణుగోపాలపురం గ్రామానికి చెందిన రమణ తోటలో పక్షుల కిలకిలారావాలతో సందడి వాతావరణం నెలకొంటుంది. అరుదైన పక్షులను తెచ్చి పెంచుతుంటారు. వీటిని చూసేందుకు స్థానికులు ఆసక్తి కనబరుస్తున్నారు.

బుజ్జి చేపలు

ఇటీవల అక్వేరియంల సంస్కృతి కూడా పెరిగింది, ప్రతి ఇంటా అక్వేరియంలు దర్శనమిస్తున్నాయి. జిల్లా కేంద్రంతో పాటు అన్ని పట్టణాల్లో అక్వేరియంల విక్రయ షాపులు వెలుస్తుండడం విశేషం. ఫుట్‌పాత్‌లపై సైతం వీటిని విక్రయిస్తున్నారు. రకరకాల రంగుల చేపలను అందుబాటులోకి తెస్తున్నారు.



రణస్థలం మండల కేంద్రానికి చెందిన జి.కుసుమితకు చిన్నతనం నుంచి కుక్క పిల్లలంటే చాలా ఇష్టం. వీధిలో కనిపించిన ప్రతి కుక్కకూ ఏదో ఒకటి ఆహారంగా పెడుతూ ఉంటుంది. ఇంటి దగ్గర రెండు కుక్కలను పెంచుతోంది. కళాశాలకు వెళ్లి వచ్చిన తరువాత ఈ రెండు కుక్కలతో ఆడుకోవడం అలవాటని చెబుతోంది. వాటితో గడిపినంత సమయం చాలా ఆనందంగా ఉంటుందని అంటోంది.

ఒత్తిడి దూరం

యాంత్రిక జీవితంతో మనిషి ఎంతో ఒత్తిడికి గురవుతున్నాడు. ఈ పరిస్థితుల్లో పక్షులు, కుక్కల పెంపకం కొంత ఒత్తిడిని దూరం చేస్తాయి. పిల్లలు సుదూర ప్రాంతాలకు వెళితే... తల్లిదండ్రుల ఆలోచనలు వారిపైనే ఉంటాయి. ఇటువంటి వారు పెంపుడు జంతువులతో కొంత స్వాంతన పొందుతారు. వాటి పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి. లేకుంటే వాటి వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

- కృష్ణచైతన్య, పీహెచ్‌సీ వైద్యాధికారి, పాతర్లపల్లి

జాగ్రత్తలు తీసుకోవాలి

కుక్కలు, పక్షులు పెంచుతున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలి. పరిశుభ్రమైన వాతావరణంలో వాటిని పెంచుకోవాలి. ఎప్పటికప్పుడు వాటికి వైద్య పరీక్షలు చేయాలి. సమయానుకూలంగా వ్యాక్సిన్లు వేయించాలి. ఆహారం విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలి. కుక్కలకు విటమిన్, మినరల్స్, కార్బోహైడ్రేట్స్‌తో కూడిన ఆహారం అందించాలి. పక్షులకు పండ్లు, కూరగాయలు, విత్తనాలతో కూడిన ఆహారం అందించడం చాలా మంచిది. వాటి ఎదుగుదలకు దోహద పడుతుంది.

-ఏడీ దుర్గారావు, రణస్థలం

కళ్లేపల్లి పీహెచ్‌సీ ప్రారంభమెప్పుడో!

- పాత పాఠశాల భవనంలో నిర్వహణ
- పూర్తి స్థాయిలో అందని వైద్య సేవలు
- అరకొర వసతులు
- సిబ్బంది, మందులు కొరత



నూతన పీహెచ్‌సీ భవనం

శ్రీకాకుళం రూరల్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): కళ్లేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభానికి నోచుకోలేదు. 2024 ఎన్నికల నాటికి భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. కానీ ఇప్పటికీ ప్రారంభించలేదు. మండలంలో ప్రధాన పంచాయతీలైన మామిడివలస, కళ్లేపల్లి గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు సరైన ఆసుపత్రి కరువైంది. సింగుపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రమే రూరల్ మండలానికి దిక్కవుతోంది. పెద్దగనగళ్లవానిపేట, ఇప్పిలి, కళ్లేపల్లి, కిల్లిపాలెం, బలివాడ, కుందువానిపేట గ్రామాల ప్రజలు వైద్యం కోసం సింగుపురంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. జనాభా ప్రాతిపదికన చూసుకున్నా.. రూరల్ మండలంలో రెండు, మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు 2023లో కళ్లేపల్లిలో 24 గంటలూ వైద్య సేవలందించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. దీంతో 2023 నవంబరులో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇక్కడి పీహెచ్‌సీని ప్రారంభించారు.

వైద్య సిబ్బంది కొరత

ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి దాదాపు ఏడాదిన్నర గడుస్తున్నా సరైన వసతులు లేవు. సిబ్బంది కొరత వేధిస్తోంది. దాదాపు 30 గ్రామాలకు ఏకైక ఆధారమైన ఈ పీహెచ్‌సీలో 14 మంది సిబ్బందిని నియమించారు. ప్రస్తుతం ఇద్దరు వైద్యులు, ఇద్దరు స్టాఫ్ నర్సులు, ఒక ఎంపీహెచ్‌ఈఓ, ఒక ఫిమేల్ సూపర్‌వైజర్, ఒక ఆఫీస్ సబార్డినేట్‌తో కలిపి ఏడుగురు మాత్రమే ఉన్నారు. ఒక ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, ఎఫ్‌ఎన్‌ఓ, నైట్ వాచ్ మన్, ఒక స్టాఫ్ నర్స్ ఒక మేల్ సూపర్‌వైజర్, ఒక పీహెచ్‌ఎన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరతతో రక్త పరీక్షలు చేయడం లేదు. గ్రామంలో ఎవరైనా రక్త పరీక్షలు చేయించుకోవాలంటే 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న రిమ్స్ ఆస్పత్రికి వెళ్లాల్సిందే. రోజూ 50 నుంచి 100 వరకు ఓపీ ఉన్న ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు కూడా అరకొరగానే ఉన్నాయి. మందులు కావాలన్నా సింగుపురం పీహెచ్‌సీ నుంచి తెప్పించుకోవాల్సిందే. ఇక గర్భిణులు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని పరీక్షించేందుకు వైద్య పరికరాలు, సరైన బెడ్‌లు కూడా లేవు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి... కళ్లేపల్లి పీహెచ్‌సీలో సౌకర్యాలు కల్పించాలని... సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

పాఠశాల భవనంలోనే..

కళ్లేపల్లిలో పీహెచ్‌సీకి సరైన భవనం లేకపోవడంతో పాత పాఠశాల భవనంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. కనీసం పది మంది రోగులు కూర్చోవడానికి కూడా సరిపోని ఓ గదిలో దీన్ని ఏర్పాటు చేశారు. అనారోగ్యంతో వచ్చే వారికి మందులు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. అత్యవసర మందులు కావాలంటే సింగుపురం పీహెచ్‌సీ నుంచి అప్పటికప్పుడు తెప్పించుకోవాల్సిందే.



ప్రస్తుత పీహెచ్‌సీ

హుద్‌హుద్ ఇళ్లకు మోక్షమెప్పుడు?

(మొదటి పేజీ తరువాయి)

పూర్తయి.. ఇళ్ల ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న సమయంలో 2019 సార్వత్రిక ఎన్నికల కోడ్ సమీపించింది. దీంతో లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించలేదు. విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు బ్రేక్ పడింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం హుద్‌హుద్ ఇళ్ల కేటాయింపుపై నిర్లక్ష్యం చేసింది. మౌలిక సదుపాయాల కల్పననూ పట్టించుకోలేదు. వరుసగా వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిలు మారుతూ ఉండడంతో హుద్‌హుద్ ఇళ్లకు బాలారిష్టాలు తప్పలేదు. కాగా.. మళ్లీ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో.. ఎట్టకేలకు 2023 నవంబరు 30న ఆదరబాదరగా 90 మంది లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ వాణి సమక్షంలో అప్పటి సబ్‌కలెక్టర్ నూరుల్‌కమర్ పర్యవేక్షణలో డ్రా తీసి.. లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించారు. కానీ ఇప్పటివరకూ విద్యుత్, తాగునీటి సౌకర్యాలు, మరమ్మతుల వంటి పనుల ఊసే లేదు. కాగా.. వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలకే ఈ ఇళ్లను కేటాయించారనే ఆరోపణలు ఉన్నాయి. వైసీపీ నాయకులు స్థానికేతరులకు ఒక్కో ఇల్లు రూ.5లక్షలకు విక్రయించారని, దీనిపై అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు పలు సమావేశాల్లో ప్రస్తావిస్తూనే ఉన్నారు.



పగిలిన ఓ ఇంటి కిటికీ అద్దాలు

కనీస సౌకర్యాలు లేక..

వైసీపీ నాయకులు కొంతమంది లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించినా.. అసౌకర్యాలు కారణంగా చాలామంది ఇళ్లల్లో దిగేందుకు ఆసక్తి చూపలేదు. ఆరు బ్లాకుల్లో 192 ఇళ్లకుగాను ప్రస్తుతం ఆరు ఇళ్లకు విద్యుత్ సౌకర్యం ఉంది. మిగిలిన ఏ ఇంటికీ విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో లబ్ధిదారులు ఉసూరుమంటున్నారు. అలాగే నిర్మాణాలు పూర్తయినా ప్రారంభానికి నోచుకోకపోవడంతో చాలా ఇళ్లు దెబ్బ తింటున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారుతున్నాయి. ఆకతాయిల చేష్టలతో కిటికీ అద్దాలు, తలుపులు ధ్వంసమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో ఇళ్లు కేటాయించాలని, మౌలిక వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

- ఈ విషయమై గృహనిర్మాణశాఖ ఈఈ నర్సింగరావు వద్ద ప్రస్తావించగా హుద్‌హుద్ ఇళ్ల కాలనీలో మౌలిక సదుపాయాలు పూర్తిచేసేందుకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. టెండర్ల ప్రక్రియ అయిన తరువాత పూర్తిస్థాయిలో పనులు చేపడతామన్నారు.

ఆ తల్లి కళ్లలో ఆనందభాష్పాలు

- జువెనైల్ హోమ్ నుంచి బాలుడు విడుదల

రణస్థలం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఒకవైపు జైలులో ఉన్న పిల్లలు.. మరోవైపు మనస్తాపంతో భర్త మృతి.. ఆ మహిళ మనోవేదన వర్ణనాతీతం. ఈ స్థితిలో ఎట్టకేలకు ఓ బిడ్డ తల్లి చెంతకు చేరాడు. ఆమె కళ్లలో ఆనందాన్ని నింపాడు. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రానికి చెందిన వ్యక్తి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. ఆ దంపతుల ఇద్దరు కుమారులు గంజాయి కేసుల్లో ఇరుక్కున్నారు. ఈ నేపథ్యంలో తండ్రి మృతదేహం అంత్యక్రియలు లేకుండా రెండు రోజుల పాటు శ్మశాన వాటికలో ఉండిపోయింది. పిల్లలిద్దరి రాక కోసం ఆ తల్లి ఎదురు చూసింది. కానీ ఆమె ఎదురుచూపులు ఫలించలేదు. చివరకు అతి కష్టం మీద కుటుంబ సభ్యులు, స్నేహితులు అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ విషాద ఘటనపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించారు. ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు. జువెనైల్ హోమ్‌లో ఉన్న చిన్న కుమారుడు శుక్రవారం విడుదలయ్యాడు. దీంతో తల్లి శ్రీలక్ష్మి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కుమారుడిని చూసి.. గుండెలకు హత్తుకుని భావోద్వేగానికి గురయ్యారు. భర్తను తలుచుకొని గుండెలవిసేలా విలపించారు. ఏ తల్లికీ ఇలాంటి పరిస్థితి రాకూడదని కన్నీరు మున్నీరయ్యారు. ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు కంట తడి పెట్టకుండా ఉండలేకపోయారు.

శోభాయమానంగా రథసప్తమి వేడుకలు

- ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష



మాట్లాడుతున్న కలెక్టర్ పుండ్కర్

అరసవిల్లి, జనవరి 17(ఆంధ్రజ్యోతి): రథసప్తమి వేడుకలను శోభాయమానంగా నిర్వహించాలని జిల్లా అధికారులను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్‌లో రథసప్తమి వేడుకల ఏర్పాట్లపై జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడలను గుర్తించాలని, 27న జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో సూర్య నమస్కారాలు చేయించాలన్నారు. వచ్చే నెల 2న 80 అడుగుల రోడ్డులో ఉదయం 8 గంటలకు సూర్య నమస్కారాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దీని బాధ్యతలను ఆయుష్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ జగదీష్‌కు కలెక్టర్ అప్పగించారు. 2, 3 తేదీల్లో ఉదయం 10 గంటలకు మున్సిపల్ గ్రౌండ్‌లో వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించాలని డీఎస్‌డీవోను ఆదేశించారు. 3న 80 అడుగుల రోడ్డులో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వీటిని సంప్రదాయం స్కూల్ డైరెక్టర్ స్వాతి సోమనాథ్ పర్యవేక్షించాలన్నారు. పార్కింగ్ ఏర్పాట్లను డీఎస్పీ సీహెచ్ వివేకానంద చూడాలన్నారు. 3న లేజర్ షో, హెలికాప్టర్ టూరిజం వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. డీఆర్వో ఎం.వెంకటేశ్వరరావు, ఆర్డీవో కె.సాయి ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనేదెవరు?

(మొదటి పేజీ తరువాయి)

లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

దళారులకే విక్రయం

ధాన్యం కొనుగోలు నిలిచిపోవడంతో రైతులు దళారీలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా వారు దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.1,840 ప్రకటించినా.. బస్తా రూ.1,740కే దళారీలు కొనుగోలు చేస్తున్నారు. రైతులు పాస్ పుస్తకాల మీద బిల్లులు చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. ఇలా నరసన్నపేట మండలంలో ఉర్లాం, నడగాం, దూకలపాడు, నారాయణవలస, బడాం గ్రామాలకు చెందిన దరళారీలు రంగ ప్రవేశం ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

రైతులను ఆదుకోవాలి

చెరువు గట్టుపై ధాన్యం నిల్వ చేశాం. ఇటీవల ధాన్యాన్ని కొంతమంది దొంగిలిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు పక్రియ పునఃప్రారంభించాలి. రైతులను ఆదుకోవాలి.

- రావులవలస సూర్యనారాయణ, బాడాం

ఉన్నతాధికారుల దృష్టికి..

ధాన్యం కొనుగోలు పక్రియ నిలిచిపోయిన విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. సాంకేతిపరమైన సమస్యతోనే ఈ పరిస్థితి ఏర్పడింది. త్వరలో కొనుగోలు వేగవంతం చేసేందుకు ప్రభుత్వం తగిన ప్రణాళిక రూపొందిస్తోంది.

- రామకృష్ణ, పౌరసరఫరాల శాఖ, డీటీ, నరసన్నపేట

అధికారులు చొరవ తీసుకోవాలి

పౌరసరఫరాల శాఖ అధికారులు చొరవ తీసుకొని ధాన్యం కొనుగోలు పక్రియ వేగవంతం చేయాలి. కళ్లాలో ధాన్యం ఉండటం బెంగగా ఉంటుంది. దళారీలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

- కింతలి చలపతిరావు, కానుకుర్తి పేట, నరసన్నపేట

విద్యార్థులకు ఏదీ ప్ర'యోగం'?

- పాఠశాలల్లో లేని రసాయనాలు
- అనేకచోట్ల పరికరాల కొరత

మెళియాపుట్టి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): గొప్పిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 284 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి సైన్స్‌పై ఆసక్తి ఉన్నప్పటికీ... గత అయిదేళ్ల నుంచి ప్రయోగశాలకు అవసరమైన రసాయనాలు, పరికరాలు లేవు. దీంతో ప్రయోగాలు చేయలేని పరిస్థితి ఉంది. అయిదేళ్ల కిందట రూ.30 వేలు మాత్రమే ల్యాబ్‌కు రావడం..అవి వినియోగించడం... ప్రస్తుతం నిధులు లేకపోవడంతో కొంతమంది ఉపాధ్యాయులు సొంత డబ్బులు పెట్టుకొని ప్రయోగాలు చేయిస్తున్నారు. ప్రభుత్వం పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పిస్తే... విద్యార్థులు సైన్స్ ప్రయోగాలు చేయడానికి.. ఆ సబ్జెక్టులపై ఆసక్తి పెంచుకోవడానికి అవకాశం ఉంటుంది.

జిల్లాలో ఇదీ పరిస్థితి

జిల్లాలో 416 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 1954 ప్రాథమిక పాఠశాలలు, 268 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో మొత్తంగా 1,74,015 మంది విద్యార్థులు ఉన్నారు. దీన్ని గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా వదిలేయడం వల్ల విద్యార్థులకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. గతంలో టీడీపీ ప్రభుత్వం విద్యార్థుల్లో ప్రయోగాలపై ఆసక్తి పెంచేందుకు నిధులు విడుదల చేసేది. వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రయోగశాలలు ఎందుకూ కొరగాకుండా పోయాయి.

పాత పరికరాలే దిక్కు

విద్యార్థులలో సైన్స్‌పై ఆసక్తి పెంచేందుకు ఏటా మండల స్థాయిలో ప్రభుత్వం సైన్స్ ఫెయిర్లు నిర్వహించేది. గత నాలుగేళ్ల నుంచి మండల స్థాయిలో నిర్వహించడానికి కూడా నిధులు మంజూరు చేయని పరిస్థితి ఉంది. దీంతో విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి ఉన్నా..ప్రయోగాలకు దూరంగా ఉండక తప్పని పరిస్థితి నెలకొంది.

ప్రయోగాలతోనే పరిజ్ఞానం

పాఠశాల స్థాయిలో విద్యార్థులకు తరగతి గదిలో చెప్పే పాఠాలతో పాటు ప్రయోగశాలల పరిజ్ఞానం కూడా కీలకం. గత వైసీపీ ప్రభుత్వం నాడు-నేడు పేరుతో అధికంగా నిధులు ఖర్చు చేసినా.. అవన్నీ భవనాలకు రంగులు వేయడానికే సరిపెట్టారు. పాఠశాలలకు కావలసిన మౌలిక వసతులు కల్పించామని చెబుతున్నా... అవి ఎక్కడా కనిపించే పరిస్థితి లేదు.



మూలకు చేరిన సైన్స్ పరికరాలు

నాలుగేళ్ల నుంచి నిధులు లేవు



సుమారు నాలుగేళ్ల కిందట సైన్స్ పరికరాల కొనుగోలుకు ప్రభుత్వం రూ.30 వేలు మంజూరు చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు నిధులు విడుదల చేయలేదు. కొన్ని సందర్భాలలో రసాయనాలను సొంతంగా డబ్బులు పెట్టి తీసుకు వస్తున్నాం. నిధులు మంజూరు చేసి, కొత్త పరికరాలు, రసాయనాలు కొనుగోలు చేస్తే విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతుంది.

- గౌతమ్, సైన్స్ ఉపాధ్యాయుడు, గొప్పిలి

పండగకు తగ్గిన మద్యం విక్రయాలు

(మొదటి పేజీ తరువాయి)

తేడా ఉంది. మొత్తం 12 సర్కిళ్ల(ఆమదాలవలస, ఇచ్ఛాపురం, కోటబొమ్మాళి, కొత్తూరు, నరసన్నపేట, పలాస, పాతపట్నం, పొందూరు, రణస్థలం, సోంపేట, శ్రీకాకుళం, టెక్కలి) పరిధిలో గతేడాది జనవరిలో 16 రోజులలో 80,843 ఐఎంఎల్ మద్యం కేసులు, 20926 బీరు కేసులు విక్రయించారు. వీటి విలువ రూ. 67,71,58,266. ఈ ఏడాది జనవరిలో 16రోజులకు గాను 91,434 ఐఎంఎల్ మద్యం కేసులు, 25,940 బీరు కేసుల విక్రయించారు. వీటి విలువ రూ.63,85,08,017 మాత్రమే. మద్యం, బీర్ల విక్రయాలు పెరిగినా ఆదాయం తగ్గడానికి గల కారణం.. మద్యం రేట్లు బాగా తగ్గించడమే. కూటమి ప్రభుత్వం కొద్దినెలలు కిందట రూ.99కే మద్యాన్ని అందుబాటులోకి తేవడంతో మందుబాబులకు కొంత ఉపశమనం లభించింది.

ఉపాధి కోసమే పీఎం ఇంటర్న్‌షిప్ ప్రొగ్రాం

శ్రీకాకుళంకలెక్టరేట్, జనవరి17(ఆంధ్రజ్యోతి):నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధితోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే పీఎం ఇంటర్న్‌షిప్ ప్రొగ్రాం లక్ష్యమని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. శుక్రవారం జడ్పీ సమావేశ మందిరంలో.. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా పీఎం ఇంటర్న్‌షిప్ కార్యక్రమంపై రూపొందించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. పీఎం ఇంటర్న్‌షిప్ ద్వారా నిరుద్యోగ సమస్య అధిగమించవచ్చని తెలిపారు.జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయికుమార్ మాట్లాడుతూ ఎస్ఎస్‌సీ, పాలిటెక్నిక్, ఐటీఐ, బీఏ, బీఎస్సీ, బీ-ఫార్మసీ, బీబీఏ, బీటెక్, వంటి డిగ్రీలు కలిగి 21-24 మధ్య యువత పీఎం ఇంటర్న్‌షిప్‌నకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన వారికి ఒన్‌టైమ్ గ్రాంట్ రూ.6వేలు, ప్రభుత్వం ద్వారా నెలవారీ సహాయం రూ.4500, పరిశ్రమల ద్వారా ఏడాది పాటు రూ.500 చొప్పున ఆర్థికసహాయం అందుతుందన్నారు. వీరికి కేంద్ర పథకాల ద్వారా ఇన్స్యూరెన్స్ సౌకర్యం కూడా కల్పిస్తారని తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యాయలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 95532 28843, 89193 66009 నెంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో జేసీ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్, జడ్పీ సీఈవో శ్రీధర్ రాజా పాల్గొన్నారు.

1న ఇచ్ఛాపురంలో రైల్వే జీఎం పర్యటన

ఇచ్ఛాపురం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌ను ఫిబ్రవరి ఒకటో తేదీన రైల్వే జనరల్ మేనేజర్ పరిశీలించనున్నారని జడ్‌యూసీసీ సభ్యుడు శ్రీనివాస్ రౌళో తెలిపారు. శుక్రవారం ఇచ్ఛాపురం రైలునిలయం సమీపంలో నార్త్‌క్యాబిన్ నుంచి స్టేషన్‌వరకు జరుగుతున్న తారురోడ్డుపనులు, చిల్డ్రన్స్ పార్క్ కాంపౌండ్‌వాల్, ఓవర్‌బ్రిడ్జిపనులను శీనివాస్‌రౌళోతోపాటు రైల్వే ఇంజనీర్లు సుర్జిత్‌మహంతి, సైట్‌ఇంజనీర్ భీమసేన్ పట్నాయక్ పరిశీలించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు ధర్మారావు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం కలెక్టరేట్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఆహారప్రాసెసింగ్ రంగం(పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్)లో 30మండలస్థాయిలో రిసోర్స్‌పర్సన్(ఎమ్మార్పీ) ఉద్యోగాల భర్తీకి సీడాప్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధిసంస్థ (డీఆర్డీఏ)పీడీ కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రోత్సాహకాల ఆధారంగా వేతనం ఉంటుందని, ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేట్, ఆహార ప్రాసెసింగ్ లేదా సహజ వనరుల అభివృద్ధి రంగంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. గతఏడాది నవంబరు ఒకటో తేదీకి 21- 30 సంవత్సరాల వయసుగల వారు ఈనెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈనెల 24న రాతపరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు విద్యార్హతల సర్టిఫికెట్లు, పాస్‌పోర్టు ఫోటోలతో ఈనెల 20లోగా డీఆర్డీఏ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని కోరారు.

వృద్ధుల సహాయకులకు శిక్షణ

శ్రీకాకుళం కల్చరల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సత్యసాయి మందిరాల్లో అనాథవృద్ధులకు సేవచేయడానికిఆసక్తిగల సేవకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా సత్యసాయి సంస్థల అధ్యక్షుడు సూర రామచంద్ర రావు తెలిపారు.శుక్రవారం శ్రీకాకుళంలోని బ్యాంకర్స్ కాల నీలోగల సాయి బృందావనంలో ఉచిత బెడ్‌సైడ్ అసిస్టెంట్ రెసిడెన్షియల్ ట్రైనింగ్ బ్రోచర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సాయంతో ఉచిత బెడ్ సైడ్ అసిస్టెంట్ రెసిడెన్షియల్ ట్రైనింగ్‌శిక్షణ నిర్వహించనున్నామని తెలిపారు. పదో తరగతి, ఇంటర్, అండర్ గ్రాడ్యూయేషన్ పూర్తిచేసిన యువత ఈనెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మదుపాంలో దుర్గాదేవి యాత్ర

జి.సిగడాం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని మదుపాంలో దుర్గాదేవియాత్ర మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అమ్మవారికి మహిళలు పసుపుకుంకుమ, ముర్రాటలు చెల్లించు కున్నారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమపూజలు జరిపారు.

గెడ్డకంచరాంలో పైడితల్లి జాతర

గెడ్డకంచరాం పైడితల్లి జాతర శుక్రవారం ముగిసింది. మూడు రోజులపాటు నిర్వహించిన జాతరలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

అండర్-12 టోర్నీ విజేత బ్లూడైమండ్స్

ఇచ్ఛాపురం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఇచ్ఛాపురంలోని సురంగి రాజా మైదానంలో జరిగిన సంక్రాంతి పురస్కరించుకుని జరిగిన నర్సింగరావు భానుమతి స్మారక ప్రీమియర్ క్రికెట్ లీగ్ అండర్-12 క్రికెట్ టోర్నీలో బ్లూడైమండ్స్ విజేతగా నిలిచింది. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కిడ్స్ స్టార్స్ వర్సెస్ బ్లూడైమండ్స్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన బ్యాటింగ్ ఎంచుకున్న కిడ్స్ స్టార్స్ నిర్ణీత 20 ఓవర్లలో 84పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. అనంతరం 85పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన బ్లూడైమెండ్స్ జట్టు రెండు వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. జిల్లా క్రికెట్ సంఘం చీఫ్ కోచ్ సుదర్శన్, వ్యాపారవేత్త బత్తుల వెంటరమణలు ట్రోఫీ లను అందజేశారు. 30 పరుగులు చేసి మూడు వికెట్లు పడగొట్టిన శ్యాంసుందర్‌కు మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీ లభించింది. కార్యక్రమంలో సీహెచ్ తిరుపతి, పి.స్నేహలత, జి.సోమేష్, సాలిన జగదీష్, గిరిధర్‌రెడ్డి, గోపి పాల్గొన్నారు.

కోల్డ్‌స్టోరేజీల నిర్మాణానికి ప్రతిపాదన: ఎండీ

పొందూరు, జనవరి (ఆంధ్రజ్యోతి) 17: రాష్ట్రంలో గోదాముల సామర్థ్యం పెంచడంతోపాటు కోల్డ్‌స్టోరేజీల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించినట్లు రాష్ట్ర గిడ్డంగులు, గోదాముల సంస్థ ఎండీ గేదెల సురేష్‌కుమార్ చెప్పారు. శుక్రవారం పొందూరులోని స్టేట్ వేర్‌హౌస్ గోదాములు పరిశీలించారు. ఆయన వెంట శ్రీకాకుళం రీజినల్ మేనేజర్ రాజశ్రీ, పొందూరు మేనేజర్ సునీత ఉన్నారు.

● ఆముదాలవలస, జనవరి 17(ఆంధ్రజ్యోతి): గిడ్డంగుల సంస్థ అభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని ఆ సంస్థ ఎండీ సురేష్‌కుమార్ కోరారు. ఆముదాలవలసలో నిత్యావసర సరుకుల గోదాము, కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు.

డ్రోన్ కెమెరాలతో పరిశీలన

శ్రీకాకుళంక్రైం, జనవరి 17(ఆంధ్రజ్యోతి):చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డిహెచ్చరించారు. బహిరంగంగా మద్యం,గంజాయి సేవించడం, పేకాట, కోడిపందేలు, ఈవ్‌టీజింగ్, చైన్ స్నాచింగ్ వంటి నేరాలపై ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు యంత్రాంగం డ్రోన్ కెమెరాల సాయంతో శ్రీకాకుళం రూరల్ ప్రాంతంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది.ఈ మేరకు శుక్రవారం శ్రీకాకుళం రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో తండేవలస, సింగుపురం, నైర, భైరి, పొన్నాం, బట్టేరు, నది పరివాహక ప్రాంతాలతో పాటు పాడుపడిన బంగ్లాలు, నివాస గృహాలపై డ్రోన్ కెమెరాలతో పోలీసులు చిత్రాలు తీసి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.

- పర్యవేక్షణకు నోచుకోని వైనం
- వసతులు కల్పించని దుస్థితి
- వేధిస్తున్న సిబ్బంది కొరత
- పాత పుస్తకాలతో నెట్టుకొస్తున్న వైనం
- ఇదీ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పరిస్థితి

నిధులు లేక.. సెస్ రాక



శ్రీకాకుళం కల్చరల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి)

శ్రీకాకుళంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం సమస్యలకు నిలయంగా మారింది. ప్రధానంగా ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించక, సెస్ బకాయిలు రాకపోవడంతో నిర్వహణ భారంగా మారింది. దీనికితోడు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోపాటు వసతులు కల్పించకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే పాఠకులు ఇబ్బంది పడుతున్నారు. దశాబ్దాల తరబడి కొత్తగా నియామకాలు లేకపోవడం, పదవీ విరమణలు వెరసి సిబ్బంది కొరత వేధిస్తోంది. దీంతో స్వీపర్లే శాఖా గ్రంథాలయాలను తెరుస్తున్నారు.



అపరిశుభ్రతగా ఉన్న పరిసరాలు

ఇదీ పరిస్థితి..

జిల్లాలో పాఠకులకోసం శ్రీకాకుళంలోని కేంద్ర గ్రంథాలయ సంస్థతో పాటు 45 శాఖాగ్రంథాలయాలను నిర్వహిస్తున్నారు. ఆయా గ్రంథాలయాల్లో స్థానికసంస్థల నుంచి వసూలు చేసే సెస్‌తో పుస్తకాలు కొనుగోలుచేయడంతోపాటు వసతులు కల్పించాల్సిఉంది. అయితే ఏళ్ల తరబడి పంచాయతీలు, ఇచ్ఛాపురం, ఆమదాలవలస మునిసిపాలిటీలు, శ్రీకాకుళం నగరపాలక సంస్థ నుంచి సెస్ బకాయిలు పేరుకుపోయాయి. జిల్లాలో సుమారు ఏడు కోట్ల రూపాయల సెస్ బకాయిలు వసూలుకాకపోవడంతో స్వీపర్లకు వేతనాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. దీనికితోడు వందలాది మంది న్యూస్‌పేపర్లు, మ్యాగ్జిన్లు చదివేందుకు వస్తుంటారు. ఇక్కడ అరకొర పత్రికలు మాత్రమే అందుబాటులో ఉం టున్నాయి. దీంతో కొందరు నిరాశతో వెనుదిరుగుతున్నారు.



కాలువపై తవ్వేసి విడిచిపెట్టిన దృశ్యం

స్వీపర్లే తెరస్తున్నవైనం..

గార శ్రీకూర్మం శాఖా గ్రంథాలయాల్లో ఒకే గ్రంథాలయ అధికారి ఉండడంతో వారు లేనిసమయంలో తాత్కాలిక వేతనంపై పనిచేస్తున్న స్వీపర్ తెరవాల్సివస్తోంది. సీతంపేట, పాలకొండ, జలుమూరు, నరసన్నపేట, కంచిలి, సోంపేట, బలగ, సరుబుజ్జిలి గ్రంథాలయాల్లో కూడా ఒకే అధికారి ఉన్నారు. శ్రీకాకుళంలో కేంద్ర గ్రంథాలయంలో గ్రేడ్-2 గ్రంథాలయ అధికారి పదవి విరమణచేసిన తర్వాత ఇంతవరకు ఆ పోస్టు భర్తీ చేయలేదు. ఇక్కడ నైట్ వాచ్‌మెన్ కూడా లేకపోవడంతో గ్రంథాలయంలోకి పశువులు చేరి చింతరవందర చేస్తున్నాయి.

నిక్షిప్త కేంద్రాలకు నిధులు ఇవ్వలేక..

పంచాయతీలు, మునిసిపాలిటీల్లో ఇంటి పన్ను వసూలు చేస్తున్నా గ్రంథాలయాలకు మాత్రం సెస్ ఇవ్వడం లేదని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు పి.ఉగ్రసేను చెబుతున్నారు. దీంతో జీతభత్యాలు, నూతన పుస్తకాలు కొనుగోలు, కరెంటు బిల్లుల చెల్లింపులకు భారంగామారింది. 2021, నుంచి ప్రస్తుతం వరకూ సెస్సు వసూలు చేయలేకపోవడంతో పుస్తక నిక్షిప్త కేంద్రాలకు కూడా నిధులు ఇవ్వడం లేదని దుస్థితి నెలకొంది. ఒక్క రణస్థలం మండలం నుంచే 50 లక్షల రూపాయలు వరకు సెస్సు రూపంలో బకాయిలు రావాల్సి ఉంది. దీనికి తోడు ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం, సెస్‌బకాయిల పుణ్యమాని కొత్త పుస్తకాలు కొనుగోలు చేయకపోవడంతోపాటు వసతులు కల్పనకు అగచాట్లు తప్పడం లేదు. ఈనేపథ్యంలో మారుతున్న సిలబస్‌కు అనుగుణంగా మార్కెట్లో లభ్యమయ్యే పుస్తకాలు అందుబాటులో లేవు. పాత పుస్తకాలతోనే నెట్టుకు రావాల్సి వస్తోంది.

మరుగుదొడ్లు లేవు.. ప్రహరీ లేదు

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్మించిన మరుగుదొడ్లు నిర్వహణ లోపం వల్ల వినియోగంలో లేకుండాపోయాయి. దీంతో ఆరుబయటకు, స్థానికంగా ఉండే ఇళ్లకు వెళ్లాల్సి వస్తోంది. ప్రధానంగా గ్రంథాలయానికి వెనుకభాగంలో ప్రహరీ లేకపోవడంతో పశువులు లోపలికి చొరబడి పరిసరాలను చిందర వందర చేస్తున్నాయి. దీనికితోడు గ్రంథాలయ సంస్థ జనావాసాలకు ఆనుకుని ఉండడంతో శబ్దకాలుష్యంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కొందరు ఆర్థిక స్థోమతలేని వారు ఇక్కడకు వచ్చి చదువుకుంటున్నారు. వారంతా మధ్యాహ్న భోజనం కూడా క్యారేజీలతో తీసుకువస్తున్నారు. అయితే భోజనం చేసేందుకు వసతి లేకపోవడంతో ఎండకు ఎండి, వర్షానికి తడిసి భోజనం చేయాల్సి వస్తోంది.

తవ్వేశారు.. వదిలేశారు

జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రధాన ద్వారం వద్ద మునిసిపల్ కార్పొరేషన్ సిబ్బంది వాటర్ పైపుల ఏర్పాటుకు తవ్వేసి వదిలేశారు. దీంతో పాఠకులు బయటకు వెళ్లే సమయంలో, లోపలికి వచ్చేటప్పుడు అందులో పడి గాయపడుతున్నారు. గ్రంథాలయానికి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం గ్రూప్-1,2 తదితర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారు, సాధారణ పత్రికలు చదవడానికి వచ్చిన వారితో రద్దీగా ఉంటోంది. సరైన సదుపాయాలు లేకపోవడంతో వారంతా ఇబ్బందిపడుతున్నారు. ప్రధానంగా సిబ్బంది కొరత వేధిస్తోంది. కొత్త నియామకాలు లేకపోవడంతోపాటు ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్నారు. వారి స్థానంలో తాత్కాలిక పద్ధతిలో సైతం భర్తీచేయని పరిస్థితి నెలకొంది. జిల్లాలోని 45 శాఖా గ్రంథాలయాల్లోనూ సరిపడ సిబ్బందిలేరు. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్ర గ్రంథాలయానికి వచ్చిన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్‌కు కేంద్ర గ్రంథాలయ సమస్యలపై పాఠకులు వినతిపత్ర అందజేసిన విషయం విదితమే.

సమస్యలు పరిష్కరిస్తాం..

త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ సెక్రటరీ బుర్రి కుమార్ రాజు తెలిపారు. గ్రంథాలయాల సంస్థ సెస్సు రూపంలో రావలసిన బకాయిలు చాలాఏళ్ల నుంచి రావడం లేదని చెప్పారు. సెస్సు రూపంలో వచ్చిన సొమ్ముతోనే శాఖా గ్రంథాలయాలతోపాటు జిల్లా గ్రంథాలయ సంస్థను అభివృద్ధికి వినియోగించాల్సిఉందని తెలిపారు. తాము ఇక్కడ సమస్యలపై ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేశామని చెప్పారు. సమస్యలను పరిష్కరించేందుకు హామీ ఇచ్చారని తెలిపారు.

సౌకర్యాలు లేవు..

దూర ప్రాంతాల నుంచి పోటీ పరీక్షలు రాయడానికి కావలసిన సమాచారం సేకరించడానికి గ్రంథాలయానికి వస్తున్నాం. ఇక్కడ సరైన సౌకర్యాలు లేవు. తక్షణమే అధికారులు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి.

-లక్ష్మణ్, పాఠకుడు,
శ్రీకాకుళం కేంద్ర గ్రంథాలయం

శబ్దకాలుష్యంతో ఇబ్బంది పడుతున్నాం..

అందుబాటులో ఉన్న బాత్‌రూమ్స్ కూడా పరిశుభ్రతగా లేవు. గ్రంథాలయంలో మంచినీటి సదుపాయం కూడా లేదు. ప్రహరీ లేకపోవడంతోచదువుకునే సమయంలో శబ్ద కాలుష్యం వల్ల ఇబ్బందిపడుతున్నాం.

-ఉదయ్‌కిరణ్, పాఠకుడు,
శ్రీకాకుళం కేంద్ర గ్రంథాలయం

నిరంతర సాధనతోనే గెలుపు: ప్రభుత్వ విప్



మాట్లాడుతున్న బెందాళం అశోక్

కంచిలి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి):నిరంతరం సాధనతోనే క్రీడాకారులకు గెలుపు సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ తెలిపారు. శుక్రవారం కంచిలి బీపీ కాలనీలో శ్రీకంచమ్మ తల్లి ఐపీఎల్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ప్రశాంతతకు దోహద పడతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి.తిరుమలరావు, ఎస్ఐ పారినాయిడు, కూటమి నాయకులు బంగారు కురయ్య, జగదీష్ పట్నాయక్, టీవీ రమణ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు ఇప్పిలి కృష్ణారావు, మద్దిలఆనంద్, కురయ్య, రామారావు పాల్గొన్నారు.

వనభోజనం చేసి.. పాత జ్ఞాపకాలు నెమరువేసుకుని

కవిటి, జనవరి17(ఆంధ్రజ్యోతి): కవిటి సముద్రతీరంలో ప్రభుత్వవిప్ బి.అశోక్ తన మిత్రులు, బ్యాడ్మింటన్ క్రీడాకారులతో శుక్రవారం సందడి చేశారు. మిత్రులతో కలిసి సముద్రతీరంలో పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం తీరంలో వనభోజనాన్ని చేశారు. కార్యక్రమంలో కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.రాజేష్ పాల్గొన్నారు.

మత్స్యకార కుటుంబాన్ని ఆదుకుంటాం: శంకర్



గడ్డెయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న శంకర్

గార/ అరసవల్లి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): బందరువానిపేటలో చేపలువేటకు వెళ్లి ప్రమాదవశాత్తుమృతిచెందిన గడ్డెయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. శనివారం బందరువానిపేటలో గడ్డెయ్య కుటుంబసభ్యులను శంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా గడ్డెయ్య దహన సంస్కార ఖర్చుల కోసం పది వేలు అందజేశారు.

● శ్రీకాకుళం రూరల్,జనవరి 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని నైరలో వల్లభ నారాయణ స్వామి రథయాత్ర మహోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే శంకర్ వల్లభనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అరవల రవీంద్ర,మోహన్ పాల్గొన్నారు.

కూటమితోనే అభివృద్ధి సాధ్యం: కళా



శ్రీరామ్మూర్తిని పరామర్శిస్తున్న కళావెంకటరావు

జి.సిగడాం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): కూటమిప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్య మని చీపురుపల్లి ఎమ్యేల్యే కిమిడి కళా వెంకటరావు తెలిపారు. శుక్రవారం చెట్టుపొదిలాం గ్రామానికి చెందిన టీడీపీ నా యకుడుభూపతి శ్రీరామ్మూర్తిని పరామర్శించి ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కూటమి నాయకులు కుమరాపు రవికుమార్, టంకాల మౌళీశ్వరరావు, సిరుగుడి గోవిందరావు, మజ్జి కన్నంనాయుడు, కోన వెంకటరావు, గొల్లాజి, జక్కంపూడి దాసు, సూరన్నాయుడు, బాలి తమ్మినాయుడు, దుర్గాసి నారాయణరావు ఉన్నారు.

సోషల్‌క్లబ్ రిజిస్ట్రేషన్ నిలిపివేయండి

పొందూరు, జనవరి (ఆంధ్రజ్యోతి) 17: పొందూరు పరిధిలో 188 సర్వేనంబరులో ఉన్న సోషల్‌క్లబ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిపివేయాలని సర్పంచ్ ఆర్.లక్ష్మి కోరారు. ఈమేరకు సబ్ రిజిస్ట్రార్ సంతోష్‌కుమార్‌కు పొందూరు పట్టణవాసులు, సోషల్ క్లబ్ ప్రతినిధులతో కలిసి సర్పంచ్ వినతిపత్రం అందజేశారు. 60 ఏళ్లుగా పోస్టుమార్టం కేంద్రంగా, సోషల్‌క్లబ్‌గా ఉన్న ఆ స్థలంలో తప్పుడు ధ్రువపత్రాలతో రిజిస్ట్రేషన్ చేసేందుకు పొందూరుకు చెందిన ఓ వ్యక్తి ప్రయత్నిస్తున్నారని, దీంతో రిజిస్ట్రేషన్ నిలిపి వేయాలని కోరారు.

జైళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి

● జిల్లా ప్రధాన న్యాయాధికారి అహ్మద్ మౌలానా

గుజరాతీపేట, జనవరి 17(ఆంధ్రజ్యోతి): జైళ్లలో ముద్దాయిలకు మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి జునైద్ అహ్మద్ మౌలానా పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కారాగారంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డితో కలిసి త్రైమాసికానికి సమావేశంలో భాగంగా శుక్రవారం జైలులో ముద్దాయిలకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జునైద్ అహ్మద్ మౌలానా మాటాడుతూ జైళ్లలో కుల ఆధారిత వివక్ష, వివక్ష విధానాలు కొనసాగుతున్నాయో లేదో అంచనా వేయడానికి ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారి టీకి సంయుక్తంగా నివేదిక సమర్పించడానికి అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. తొలుత జైలు పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లాన్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు, డీఎంహెచ్‌వో బాలమురళీకృష్ణ, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ జాన్‌సుధాకర్, డీఈవో తిరుమల చైతన్య, సోషల్‌వేల్ఫేర్‌అధికారి విశ్వమోహన్, సుధా, త్రినాథస్వామి, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో సత్తాచాటిన శ్రీకాకుళం క్రీడాకారుడు

శ్రీకాకుళం స్పోర్ట్స్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి):శ్రీకాకుళానికి చెందిన బొండాడ దీవెన్‌కుమార్ జాతీయస్థాయి సౌత్‌జోన్ సబ్ జూనియర్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో సత్తాచాటాడు. పాండి చ్చేరిలో ఈనెల 10నుంచి 12 వరకు జరిగిన ఈ పోటీల్లో 49 కేజీల విభాగంలో రజిత పతకం కైవసం చేసుకున్నాడు.జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కె.శ్రీధర్, రాష్ట్ర బాక్సింగ్ కార్యదర్శి బీప లక్ష్మణ్‌దేవ్, కోచ్‌ఎం.ఉమామహేశ్వరరావు అభినందించారు.

దివ్యాంగుల స్వావలంబనే స్వాభిమాన్ లక్ష్యం: కలెక్టర్



వినతిని స్వీకరిస్తున్న కలెక్టర్

శ్రీకాకుళం కలెక్టరేట్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు స్వావలంబన కల్పించడమే లక్ష్యంగా స్వాభిమాన్ కార్యక్రమాన్ని ప్రతి నెల మూడో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. శుక్రవారం శ్రీకాకుళం లోని జడ్పీ సమావేశ మందిరంలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తోకలిసి దివ్యాంగుల నుంచి 17 వినతులను స్వీకరించా రు. కార్యక్రమంలో డీపీవో కె.భారతీ సౌజన్య, ఉపాధి కల్పనాధికారి కె.సుధ, గృహ నిర్మాణ సంస్థ పీడీ గణేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఎం.సూర్యకిరణ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయికుమార్ పాల్గొన్నారు.

ఎర్రముక్కాంలో ఫ్లెక్సీ చించివేత

సోంపేట, జనవరి 17(ఆంధ్రజ్యోతి):మండలంలోని ఎర్రముక్కాంలో టీడీపీ నాయకులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ చించివేయడంపై కలకలం నెలకొంది. నూతనసంవత్సర, సంక్రాంతి పురస్కరించుకుని ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ శుక్రవారం ఉదయం కొంతభాగాన్ని కొందరు చించివేశారు. ఇది మంచి సంస్కృతి కాదని గ్రామస్థులు చెబుతున్నారు.

మినీ గోకులాలతో ఉపాధి

- పండుగ వాతావరణంలో ప్రారంభం
- కూటమి ప్రభుత్వ నిర్ణయంపై పాడి రైతుల్లో ఆనందం

సంతబొమ్మాళి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): పాడి పశువులను పెంచ డం ద్వారా అదనపు ఆదాయం పొందే దిశలో కూటమి ప్రభుత్వం తీసు కున్న నిర్ణయంతో పాడి రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో మినీ గోకులాలను గత టీడీపీ హయాంలోనే అమలు చేశారు. అయితే ఆ తరువాత వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయలేదు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ పథ కాన్ని తిరిగి పునరుద్ధరించింది. ఈ నేపథ్యంలో మినీ గోకులాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో ఎక్కువ మంది రైతులు పాడి పోషణ, గొర్రెలు, మేకల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నారు. తాజాగా ఉపాధి హామీ పథకంలో భాగంగా మినీ గోకులాలను రాయితీపై అందిస్తుండడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ పథకంలో భాగంగా ఆరు పశువుల షెడ్‌కు రూ2.30 లక్షలు, నాలుగు పశువులకు రూ.1.85 లక్షలు, రెండింటికి రూ1.50 లక్షల చొప్పున ప్రభుత్వం మంజూరు చేస్తోంది. ఈ నిధులతో మినీ గోకులాలను రైతులు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. జిల్లాకు 1,413 మినీ గోకులాలు మంజూరు కాగా ఇప్పటి వరకు 704 నిర్మాణం పూర్త య్యాయి. క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ, పశు సంవర్థక శాఖ అధికారుల పర్యవేక్షణ లో మినీ గోకులాల నిర్మాణం వేగవంతమైంది. పనులు పూర్తయిన మినీ గోకులాలను ఇటీ వల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పండుగ వాతావరణంలో ప్రారంభించారు. మిగిలిన లక్ష్య సాధన దిశలో అధి కారులు చర్యలు తీసుకుంటున్నారు.



గోవిందపురంలో ఏర్పాటు చేసిన మినీ గోకులం షెడ్

రైతులకు ఎంతో ఉపయోగం



మినీ గోకులాలు రైతులకు ఎంతగానో ఉపయోగ పడతాయి. ప్రభుత్వం అందిస్తున్న రాయితీతో వీటిని ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వస్తున్నారు. సంతబొమ్మాళి మండలానికి 52 మినీ గోకులాలు మంజూరు కాగా ఇప్పటివరకు 37 పూర్తి అయి ప్రారంభం కూడా చేశారు.
-పంగ నర్సింహమూర్తి, ఏపీవో, ఉపాధి, సంతబొమ్మాళి

క్రైం కార్నర్

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

సంతబొమ్మాళి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): గొల్ల పేటకు చెందిన పాలిన వీరాస్వామి (36) పురు గుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నాడని సంతబొమ్మాళి ఎస్ఐ వై.సింహాచలం తెలిపారు. ఆయ న తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. నిత్యం మద్యం తాగుతుండడంతో భార్య పార్వతి మందలించడంతో పండుగ పూట తనను మందలిస్తావా అంటూ పురుగుల మందు సేవించినట్లు తెలిపారు. వెంటనే శ్రీకాకుళం రిమ్స్‌కు తర లించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు మగ పిల్లలున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉద్దండపాలెంలో ఆత్మహత్యాయత్నం

సంతబొమ్మాళి, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉద్దండపాలెం గ్రామానికి చెందిన చింతాడ శంకరరావు (54) పురుగుల మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడినట్లు ఎస్ఐ వై.సింహాచలం తెలిపారు. వెంటనే ఇతడిని నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పి చికిత్స అందిస్తున్నారు. కుటుంబ తగాదాలతోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

బంగారం చోరీపై ఫిర్యాదు

ఎచ్చెర్ల, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఎచ్చెర్ల గ్రామానికి చెందిన పుల్లూరు వెంకటరమణ తన ఇంట్లోని రెండు తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయని శుక్రవారం పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేశాడు. గత ఏడాది నవంబరులో తన ఇంట్లో బీరువాలో దాచిన బంగారు ఆభరణాలను ఈనెల 13న పరిశీలించగా కన్పించడం లేదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మద్యం సీసాలతో ఒకరి అరెస్ట్

ఎచ్చెర్ల, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగాలపేటకు చెందిన డి. సూర్యనారాయణను ఎనిమిది మద్యం సీసాలతో శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. ముందస్తు సమాచారం మేరకు సూర్యనారాయణ ఇంటి వెనుక భాగంలో పోలీసులు తనిఖీ చేయగా, మద్యం విక్రయిస్తున్న సూర్య నారాయణను పట్టుకున్నారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని సూర్య నారాయణను అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు.

మూడు రోజులుగా తాగునీరు లేదు

- ఇబ్బందులుపడుతున్న గ్రామస్థులు



తాత్కాలికంగా ట్యాంకర్‌తో నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

మెళియాపుట్టి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మెళియాపుట్టి మండల కేంద్రం లో రక్షిత నీటి పథకం ద్వారా గడచిన మూడు రోజులుగా నీరు సరఫరా కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ పంప్ ఆపరేటర్‌కు మూడు నెలల నుంచి వేతనం చెల్లించ కపోవడంతో నీటిని సరఫరా చేయలేదు. వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీల నిధులను ఇతర ఖాతాలకు మళ్లించారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పంచాయతీలకు అధికంగా నిధులు వస్తున్నా పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాకు సైతం కేటాయించకపో వడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవు తున్నారు. ప్రజలు పడుతున్న ఇక్కట్లను గమనించిన గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఏరుసు శ్రీనివాస రెడ్డి స్పందించి శుక్రవారం ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొళా యిల ద్వారా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి సాయం



నగదు అందజేస్తున్న గ్రామస్థులు

సంతబొమ్మాళి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): బోరుభద్ర గ్రామానికి చెందిన కుమ్మరి రాము అనారోగ్యంతో మృతి చెందాడు. ఇతనికి భార్య, నాలుగేళ్ల కుమారుడు, దివ్యాంగుడైన సోదరుడు, అనారోగ్యంతో ఉన్న తల్లిదండ్రులు న్నారు. ఈ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలు సుకుని గ్రామస్థులు మానవత్వం చాటుకున్నారు. కూలీ చేసుకుంటూ జీవ నం సాగిస్తున్న రాము మృతి చెందడంతో గ్రామానికి చెందిన ఉద్యోగులు రూ.1.05 లక్షల నగదును శుక్రవారం అందించారు. గ్రామస్థులు డీఎస్పీ కర జాడ రామారావు, ఎస్ఐ గొనప గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

కోటబొమ్మాళి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): శ్రీకొత్తమ్మతల్లి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానికి శ్రీకాకుళానికి చెందిన జీవీ ఎస్ఆర్ పట్నాయక్, లక్ష్మీకుమారి దంపతులు శుక్రవారం రూ.2 లక్షలు చెక్కును ఈవో వాకచర్ల రాధాకృష్ణకు అందజేశారు. వారికి అమ్మవారి చిత్రపటాన్ని ఈవో అం దించారు. కార్యక్రమంలో అర్చకులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు బిల్లుల చెల్లింపు

ఎల్.ఎన్.పేట, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న మెటీరియల్ పనులకు నిబంధనల మేరకు బిల్లుల చెల్లింపులు చేపడతామని క్వాలిటీ కంట్రోల్ ఏఈ చైతన్య తెలిపారు. వైసీపీ పాలనలో తురకపేట, దబ్బ పాడు, బొర్రంపేట గ్రామాల్లో చేపట్టిన జగనన్న కాలనీ లకు సంబంధించిన మట్టిపనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు జరిగి సుమా రు ఐదేళ్లయినా ఇంకా 25 శాతం బిల్లులు చెల్లించాల్సి ఉంద న్నారు. జరిగిన పనుల నాణ్యతను పరిగణనలోకి తీసుకొని బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నా రు. ఈఈ సింహాద్రి, టీఏ ఆర్. మన్మథరావు, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మావతి ఉన్నారు.

భక్తులకు నాగసాధువు ఆశీర్వాదం



టెక్కలి, జనవరి 17(ఆంధ్రజ్యోతి): టెక్కలి పాతజాతీయ రహదారి టెక్కలి-తెంబూరు రోడ్డు జంక్షన్‌లో శుక్రవారం నాగ సాధువు జితేంద్రసింగ్ నాగరాజ్ భక్తులకు ఆశీర్వాదం అందిం చారు. ఉత్తరప్రదేశ్ కాశీ హరిశ్చంద్ర ఘాట్ నుంచి బయలు దేరి శ్రీశైలం వెళ్తూ మార్గమధ్యంలో టెక్కలి విచ్చేసి ఈ ప్రాంత విశేషాలపై ఆరా తీశారు. నాగసాధువును చూసేం దుకు స్థానికులు పోటీపడ్డారు. వీరికి బొట్టు పెడుతూ ఆశీర్వాదం అందించి శ్రీశైలం బయలుదేరారు.

సభ్యత్వ నమోదులో టీడీపీ రికార్డు: కలమట



మాజీ ఎంపీటీసీ నారాయణను పరామర్శిస్తున్న కలమట వెంకటరమణ మూర్తి

పాతపట్నం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): సభ్యత్వ నమోదు లో టీడీపీ రికార్డు సృష్టించిందని, ఇది టీడీపీకే సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ మూర్తి అన్నా రు. మాజీ ఎంపీటీసీ కనకల నారాయణ, గోపాల పురానికి చెందిన రమణయ్య ఇటీవల మాతల వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారని తెలుసుకుని శుక్ర వారం కలమట పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. 1,00,05,576 సభ్యత్వ నమోదు చేసి ప్రపంచ రికార్డు సృష్టించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మిరియాబిల్లి బాబూరావు, ఇప్పిలి రాజా, రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

సాగునీరందేలా చర్యలు తీసుకోండి

నందిగాం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): వంశధార ఎడమ కాలువ ద్వారా విడుదల చేసిన నీటికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరు తున్నారు. రబీలో సాగు చేస్తున్నందున ఆయా ప్రాంతాలకు సకాలంలో నీరు అందించేందుకు వంశధార అధికారులు చొరవ చూపాలని మాజీ సర్పంచ్ జె.మోహనరావు, నీటి సంఘం ప్రతినిధులు, పలువురు రైతులు కోరారు. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచనలకు అనుగుణంగా నీరు విడుదలైనందున అధికారులు ఆయా ప్రాంతాల్లో కాలువల్లో అడ్డులను తొలగించాలని కోరారు.

నీరుగారుతున్న లక్ష్యం

- అలంకారప్రాయంగా చెత్త సంపద కేంద్రాలు
- పట్టించుకోని పంచాయతీల అధికారులు

హిరమండలం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా పంచాయతీ లను బలోపేతం చేసేందుకు గాను 2014-19 మధ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ నిధులతో చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేశాయి. అయితే అవి వినియోగంలో లేక పోవడం తో ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు పడు తున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. పట్టణాలు, గ్రామా ల్లోని ఇళ్లు, వాణిజ్య కేంద్రాలు, హోటళ్ల నుంచి తడి, చెత్తలను వేర్వేరుగా సేకరించి వాటిని ఈ కేంద్రా లకు తీసుకువచ్చి ఎరువులుగా తయారు చేసి రైతులకు విక్రయించాలన్నది ప్రభుత్వ ఆశయం. ఈ దిశగా లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలను సక్రమంగా వినియోగించక పోవడంతో అదనపు ఆదాయం మాట అటుంచితే అవి నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. జిల్లాలో 912 గ్రామాల్లో చెత్త నుంచి సంపద కేంద్రాలు ఏర్పాటుకు గతంలో టీడీపీ ప్రభుత్వం మంజూ రు చేసింది. 678 కేంద్రాల పనులు పూర్తి చేశారు. స్థల సమస్య, ఇతర కారణాల వల్ల మిగిలినవి పూర్తి కాలేదు. పంచాయ తీ జనాభాను బట్టి ఒక్కో నిర్మా ణానికి రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు విని యోగించారు. ఎరువుల తయారీకి గాను తడి, పొడి చెత్తలు వేరు చేసేందుకు తొట్లెలను నిర్మించారు. చెత్త సేకరణకు ఒక్కో ఇంటికి రెండు ప్లాస్టిక్ బుట్టలు పంపిణీ చేశారు. హరితరాయబారులను నియమించారు. అయితే కొన్ని పంచాయతీల్లో మాత్రమే ఎరువుల ను తయారు చేసి విక్రయించారు. ఆ తరువాత ప్రభుత్వం మారడంతో ఈ కేంద్రాలను గాలికి వదిలేసింది. స్వచ్ఛ భారత్ నిధులు రావడంతో క్లాప్‌మిత్రలను వైసీపీ ప్రభుత్వం నియమించింది. అనంతరం కొన్ని నెలలకే వేతనాలు నిలుపుదల చేసి ప్రజల నుంచి చెత్తసేకరణకు నగదు వసూలు చేసి వీరికి వేతనాలివ్వాలని ఆదేశించింది. అయితే వేతనాలు సక్రమంగా ఇవ్వక పోవడంతో వారు కూడా నామమాత్రంగానే పనులు చేశారు. దీంతో లక్ష్యం నీరుగారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీటిని వినియోగంలోకి తీసుకు రావడం ద్వారా పంచాయతీలకు అదనపు ఆదాయం తీసుకు వచ్చే లా చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



అంబావల్లి గ్రామంలో నిరుపయోగంగా ఉన్న సంపద కేంద్రం

మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారం



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ న్యాయాధికారి ప్రసన్నలత

కోటబొమ్మాళి, జనవరి 17 (ఆంధ్ర జ్యోతి): మధ్య వర్తిత్వం ద్వారా ఇరు పక్షాల సమ్మతితో కేసులను పరిష్కరిం చుకోవచ్చని సివిల్ కోర్టు జూనియర్ సివిల్ న్యాయాధికారి బీఎంఆర్ ప్రసన్న లత అన్నారు. శుక్రవారం కోర్టు ఆవ రణలో న్యాయవాదులు, కక్షిదారు లతో మధ్యవర్తిత్వంపై అవగాహన సదస్సు నిర్వ హించారు. మధ్యవర్తిత్వం, దాని ఉపయోగాన్ని వివరించారు. కార్యక్ర మంలో ఇన్‌చార్జి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శాంతి సంతోషి, ఏజీపీ ఎస్. తిరుమలరావు, న్యాయ వాదులు లకినేని శ్రీనివాస్, బి.నారాయణరావు, కవి టి మన్మథరావు, పూజారి వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణతో రక్షణ



ద్విచక్ర వాహనదారులతో మాట్లాడుతున్న ఏఎస్ఐ శ్రీనివాసరావు

పాతపట్నం,జనవరి 17 (ఆంధ్ర జ్యోతి): హెల్మెట్ ధారణతో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణా పాయం నుంచి రక్షణ పొందవచ్చని ఏఎస్ఐ టి.శ్రీని వాసరావు అన్నారు. స్థానిక బస్టాం డ్ సమీపంలో శుక్రవారం ద్విచక్ర వాహనదారు లకు హెల్మెట్ వినియో గంపై అవగాహ న కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఎక్కువగా హెల్మెట్ ధరించక పోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయ ని, వీటి తీవ్రతను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటిం చాలన్నారు. కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

అపరాల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

నరసన్నపేట, జనవరి 17(ఆంధ్రజ్యోతి): అపరాల సాగులో యాజమాన్య పద్ధతు లను పాటించడం ద్వారా అధిక దిగుబడు లను సాధించవచ్చని ఏవో సునీత అన్నారు. శుక్రవారం గొట్టిపల్లి, మామిడివలస గ్రా మాల్లో పొలంపిలుస్తోంది' కార్యక్రమం నిర్వ హించారు. పువ్వు దశలో చీడల బారి నుంచి రక్షణ పొందేందుకు వ్యవసాయాధి కారుల సూచనలు పాటించాలన్నారు. కార్య క్రమంలో వీఏవో ఝాన్సీ పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్ వర్ధంతి

నరసన్నపేట, జనవరి 17(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆదివారంపేట చిల్డ్రన్ పార్కులో టీడీపీ వ్యవస్థాప కులు, మాజీ ముఖ్య మంత్రి ఎన్టీరామారావు వర్ధంతిని శనివారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఉద యం 9 గంలకు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పిస్తామన్నారు. అలాగే పార్టీ కార్యాలయంలో జరిగే కార్యక్ర మంలో కూడా టీడీపీ అభిమానులు, కార్య కర్తలు, నాయకులు హాజరుకావాలన్నారు.

చిన్నబజార్ పార్కులో..

టెక్కలి, జనవరి 17(ఆంధ్రజ్యోతి): టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతిని శనివారం ఉదయం టెక్కలి చిన్నబజారు పార్కులో నిర్వహిస్తు న్నట్లు టీడీపీ మండల అధ్య క్షుడు బగాది శేషగిరి ఒక ప్రకటనలో తెలిపారు. కార్య కర్తలు, అభిమానులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రక్తదానం చేయండి

పాతపట్నం. జనవరి 17 (ఆంధ్రజ్యోతి): టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా శనివారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పైల బాబ్జీ తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యం లో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని, పార్టీ నేతలు, కార్యకర్తలు, యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పథకాలు అందేలా కృషి చేయాలి

మందస,జనవరి 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఒడియా బ్రాహ్మణులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సభ్యులంతా కలిసి కట్టుగా పాటుపడాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివాజీ పాణిగ్రాహి అన్నారు. మందస లక్ష్మీనృసింహ స్వామి దేవాలయం లో శుక్రవారం సంఘం క్యాలెండర్‌ను ఆవి ష్కరించారు. ఒడియా బ్రాహ్మణుల ఉన్నతి కి అంతా కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మందస మండల ఒడియా బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్‌పాడి, సభ్యులు ప్రదీప్‌కుమార్‌సాహు, నిర్మల్ పాణిగ్రాహి, జగదీష్‌పండా పాల్గొన్నారు.

నేడు 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్'

కోటబొమ్మాళి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): గ్రామాలు ఆరోగ్యకరంగా ఉండే లా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాల యంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి క్షేత్ర సహాయ కులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శనివారం నిర్వహించనున్న 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్'ను విజయవంతం చేయాలని కోరారు. ఏపీవో జి.హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

- టెక్కలి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌ను చేప ట్టాలని మండల ప్రత్యేకాధికారి శైలజ కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ భాయి, ఏపీవో ప్రసాదరావు పాల్గొన్నారు.
- ఎల్.ఎన్.పేట, జనవరి 17(ఆంధ్ర జ్యోతి): అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, పీహెచ్‌సీల్లో శని వారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ చేపట్టా లని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రం చేసి పిచ్చి మొక్క లను తొలగించి మొక్కలు నాటాలన్నారు.
- నందిగాం, జనవరి 17 (ఆంధ్ర జ్యోతి): శనివారం నిర్వహించనున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌ను విజయవంతం చేయాలని ఎంపీడీవో టి.రాజారావు సూచిం చారు. అధికారులతో సమావేశం నిర్వ హించారు. పాఠశాలలు, పీహెచ్‌సీ ఆవరణ లను పరిశుభ్రం చేయాలని సూచించారు.

రోడ్లపైకి కొండ చిలువలు

- భయాందోళనలో ప్రజలు

వజ్రపుకొత్తూరు, జనవరి 17 (ఆంధ్ర జ్యోతి): బెండికొండ, తాడివాడ కొండ సమీపంలోని గ్రామాల్లో రాత్రి వేళల్లో కొండ చిలువలు సంచరిస్తుండడంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతు న్నారు. కొండలపై నుంచి కిందకు దిగి రోడ్లపైకి వస్తుండడంతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పెంపు డు జంతువులు, కోళ్ల గూడుల్లోకి కొండ చిలువలు చేరి మింగుతున్నాయని పేర్కొం టున్నారు. దీంతో మేకలు, కోళ్లను కాపాడు కునేందుకు పాట్లు పడుతున్నామని వాపో తున్నారు. అటవీ శాఖాధికారులు స్పందించి కొండ చిలువల బారి నుంచి కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరు తున్నారు.



బెండికొండ సమీపంలో రోడ్డుపై నిలిచిన కొండచిలువ

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



వజ్రపుకొత్తూరు: నగరంపల్లి హైస్కూల్‌లో 1989-90 నాటి విద్యార్థులు



టెక్కలి: డిగ్రీ కళాశాల విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు



కోటబొమ్మాళి: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న హరిశ్చంద్రపురం పాఠశాల పూర్వ విద్యార్థులు

వజ్రపుకొత్తూరు/టెక్కలి/కోటబొమ్మాళి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): వివిధ పాఠశా లల్లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ కలయిక కార్యక్రమాలను నిర్వహించారు. వజ్రపు కొత్తూరు మండలం నగరపంల్లి హైస్కూల్ లో 1989-90, కోటబొమ్మాళి మండలం హరిశ్చంద్రపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 2010-11లో పదో తరగతి చదువుకున్న విద్యార్థుల సమ్మేళనం నిర్వహిం చారు. అలాగే టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2013-16 విద్యా సంవత్సరాల మధ్య సీబీ జెడ్, బయోకెమిస్ట్రీ, బీహెచ్‌సీ పూర్తి చేసిన విద్యార్థులు కూడా కలుసుకుని నాటి మధురస్మృతులను మననం చేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులు, అధ్యాపకులను సత్కరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆర్థి కంగా ఇబ్బందుల్లో ఉన్న సహచరు లను ఆదుకునేందుకు నిర్ణయించుకున్నారు. హరిశ్చంద్రపురంలో నాటి ఉపా ధ్యాయు లు సి.చిరంజీవునాయుడు, చింతాడ సత్యనారాయణ, తమ్మినేని లక్ష్మణ రావు, కృష్ణా రావు, అర్జునరావులను సత్కరించారు. కార్యక్రమాల్లో కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు బి.శశిభూషన్, నువ్వలరేవు మాజీ సర్పంచ్‌లు కె.కేశవ రావు, ధర్మారావు, దాలి బందు, మాధవరావు, మోహనరావు, నగరంపల్లి హైస్కూల్ హెచ్‌ఎం డి.కేశవరావు, టెక్కలి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోవిందమ్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆత్మీయుల అభిమానంతో ఆనందం: ఎంజీఆర్



ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న క్లాస్‌మేట్స్

పాతపట్నం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఆత్మీయుల అభిమానం వల్ల ఆనం దంతో కూడిన జీవనం సాగుతుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. పెద్దసీది జడ్పీ ఉన్నతపాఠశాలలో 1988-89 సంవత్సరంలో 10వ తరగతి చది విన విద్యార్థుల ఆత్మీయ కలయిక శుక్రవారం నిర్వహించారు. తన క్లాస్ మేట్స్‌ను కలవడం ఆనందంగా ఉందన్నారు. దీనిని జీవితకాలం మరువలేన న్నారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆయనకు సహచర విద్యార్థులు పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. నాటి ఉపాధ్యాయులను సత్కరించి వారి ఆశీర్వాదాలు స్వీకరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కేరట్ మనదే!

భోజనకుతూహలం
ఆహారంతో ఆరోగ్యం

'కేరో' అనే ఇండో-యూరోపియన్ మూల పదానికి 'కొమ్ము' ఆకారంలో ఉండేదని అర్థం. పసుపుకొమ్ము, శొంఠి కొమ్ము లాగానే 'కేరెట్ కొమ్ము' అని వాడేవారు. చాలామంది ఇది విదేశాల నుంచి మనకు దిగుమతి అయిన దుంప అని భావిస్తారు. వాస్తవానికి ఈ దుంప మన దేశంలో కొన్ని వేల ఏళ్లుగా పండుతోంది. మన ప్రాచీన ఆయుర్వేద గ్రంథాలు గుంజన దుంపలు, గాజర గడ్డలనే పేర్లతో కేరట్‌నే పేర్కొన్నాయి. 16వ శతాబ్ది నాటి భోజన కుతూహలం, 17వ శతాబ్ది నాటి హంసవింశతి గ్రంథాలలో ఈ దుంప ప్రస్తావన ఉంది.

మనకు దొరికే గాజర దుంపలు లేత కాషాయ రంగులో ఉంటాయి. ఇవి మిగిలిన రంగుల్లో కూడా మనకు లభ్యమవుతాయి. కేరట్ కాయలను మెరికార్స్ అంటారు. మానవ శరీరంలో నిర్మాణ క్రియలకు సమస్యలు ఏర్పడినప్పుడు వాటిని సరిచేసే గుణం వీటికుంది. ఇక కేరట్‌లోని బీటాకెరోటీన్ అనే పదార్థంవల్ల ఆ దుంపలకు కాషాయ వర్ణం ఏర్పడుతుంది. సాధారణంగా మొక్కల్లోని కణాలను అల్ట్రావయెలెట్ కిరణాల నుంచి ఈ బీటాకెరోటిన్ కాపాడుతూ ఉంటుంది. అందువల్లే కేరట్‌ను తింటే బీటాకెరోటిన్ శరీరానికి అందుతుంది. చర్మం నిగనిగలాడుతుంది. అంతే కాకుండా కంటి చూపు మెరుగుపరచటానికి కూడా కేరట్ ఉపకరిస్తుంది. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటిష్ సైనికులకు కంటి చూపు మెరుగుపరచటం కోసం కేరట్‌ను ఆహారంగా పెట్టేవారట!



కేరట్, ముల్లంగి, కీర... ఈ మూడు దుంపలను సమాన పరిణామాల్లో తీసుకొని జ్యూస్ చేసుకొని రోజూ ఉదయం తాగితే శరీరంలోని అనేక రకాల రోగాలు తగ్గుతాయి. దీనిలో కొద్దిగా పెరుగు కలిపినా మంచిదే.

'భోజన కుతూహలం' గ్రంథం ప్రకారం కేరట్ వల్ల కలిగే ప్రయోజనాలివి...

- కేరట్‌లు కఫ దోషాలను పోగొడతాయి. కడుపు ఉబ్బరాన్ని, ఆమ్లాలను తగ్గిస్తాయి.
- నులిపురుగులను అరికడతాయి. కడుపునొప్పి వంటి సమస్యలకు ఔషధంగా పని చేస్తాయి.
- శరీరంలో వేడి తగ్గుతుంది. చలవ చేస్తుంది. దప్పిక కూడా తగ్గుతుంది.
- స్త్రీలలో రక్తస్రావాన్ని అరికట్టడానికి ఇవి ఉపకరిస్తాయి
- అమీబియాసిస్ వ్యాధి ఉన్నవారికి కేరట్‌వల్ల ఎన్నో ప్రయోజనాలుంటాయి.

● గంగరాజు అరుణాదేవి

ఆవకాయ, మాగాయి, నిమ్మకాయ...
ఇలా రకరకాల నిల్వ పచ్చళ్లు తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని...
అందువల్ల ఎక్కువగా తినవద్దని... తాజా కూరగాయలతో
తయారుచేసిన పచ్చళ్లనే తినమని
డాక్టర్లు సూచిస్తూ ఉంటారు.
అలాంటి కొన్ని పచ్చళ్ల తయారీ...
మీ కోసం.



వంటిల్లు

తాజా తాజా చట్నీలు

మిక్స్‌డ్ వెజిటబుల్ చట్నీ

కావాల్సిన పదార్థాలు:

ఉల్లిపాయ ముక్కలు- పావు కప్పు, తరిగిన పచ్చిమిర్చి- రెండు చెంచాలు, తరిగిన అల్లం: అర చెంచా, వెల్లుల్లి రెబ్బలు- నాలుగు, పసుపు- అర చెంచా, టమోటా ముక్కలు- ఒక కప్పు, కేరట్- అర కప్పు, బీన్స్- పావు కప్పు, కాలీఫ్లవర్- అర కప్పు, తరిగిన కొత్తిమీర- రెండు చెంచాలు, చింతపండు రసం- రెండు చెంచాలు, పంచదార- ఒక చెంచా, ఉప్పు- తగినంత, నూనె- పావు కప్పు, ఆవాలు- ఒక చెంచా, మినపప్పు- ఒక చెంచా, జీలకర్ర- ఒక స్పూను, ఎండు మిరపకాయలు- రెండు, ఇంగువ- తగినంత

తయారీ విధానం:



- కేరట్, బీన్స్, కాలీఫ్లవర్ ముక్కలను కుక్కర్‌లో ఒక విజిల్ వచ్చే దాకా ఉడికించాలి. ఆ తర్వాత బయటకు తీసి చల్లార్చాలి.
- ఒక మూకుడులో నూనె తీసుకొని అందులో తరిగిన ఉల్లిపాయలు, అల్లం, పచ్చిమిర్చి ముక్కలు, వెల్లుల్లి రెబ్బలు వేసి దోరగా వేయించాలి. చివరగా పసుపు వేయాలి.
- ఆ మిశ్రమంలోనే టమోటాలు వేసి ఉడకనివ్వాలి. తరువాత ఉడికించిన కూర ముక్కలు వేయాలి. పంచదార కలపాలి.
- కూర ముక్కల్లోని నీళ్లు ఆవిరి అయ్యేదాకా మగ్గనివ్వాలి. ఈ మిశ్రమాన్ని కిందకు దింపి చల్లారనివ్వాలి.
- ఒక మిక్సీలో ఈ మిశ్రమాన్ని, కొత్తిమీర, చింతపండు రసం, ఉప్పు వేసి ముద్దగా చేయాలి. దీనిని ఒక గిన్నెలో పెట్టుకోవాలి.
- వేరే మూకుడులో కొద్దిగా నూనె వేసి ఆవాలు, మినపప్పు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, ఇంగువ వేసి వేయించాలి. దీనిని గిన్నెలోని పచ్చడిలో కలపాలి.

జాగ్రత్తలు:

- పంచదార వేయటంవల్ల పచ్చడిలో ఉన్న ఆమ్ల లక్షణాలు తొలగిపోతాయి. తినటానికి కమ్మగా ఉంటుంది.
- ఈ పచ్చడిలో టమోటా ముక్కలు ఎక్కువ వేయకూడదు.

ముల్లంగి ఆకుల చట్నీ



కావాల్సిన పదార్థాలు:

తరిగిన కొత్తిమీర- అర కప్పు, ముల్లంగి ఆకులు- అర కప్పు, ముల్లంగి ముక్కలు- పావు కప్పు, వెల్లుల్లి రెబ్బలు- ఆరు, పచ్చిమిర్చి ముక్కలు- రెండు చెంచాలు, తరిగిన అల్లం ముక్కలు- అర చెంచా, నూనె- రెండు చెంచాలు, నిమ్మకాయ రసం- నాలుగు చెంచాలు, ఉప్పు- తగినంత

తయారీ విధానం:

- మూకుడులో నూనె వేసి కొత్తిమీర, ముల్లంగి ఆకులు, పచ్చిమిర్చి ముక్కలు, అల్లం ముక్కలు, వెల్లుల్లి రెబ్బలు వేసి దోరగా వేయించాలి.
- ఈ మిశ్రమం చల్లారిన తర్వాత మిక్సీలో వేసి ముద్దగా చేయాలి.
- ఆ మిశ్రమంలోనే ముల్లంగి ముక్కలు, ఉప్పు వేసి బాగా ముద్దగా చేయాలి. అందులో నిమ్మకాయ రసం కలపాలి.

జాగ్రత్తలు:

- కొన్నిసార్లు ముల్లంగి చేదుగా ఉంటుంది. అలాంటి ముల్లంగిని వాడకూడదు. లేత ముల్లంగి ఆకులతో మంచి రుచి వస్తుంది.
- నిమ్మ రసం కూడా తగినంత చేర్చుకోవాలి. నిమ్మ రసం ఎక్కువ అయినా రుచి బాగుండదు.

చేమ ఆకుల చట్నీ

కావాల్సిన పదార్థాలు:



సన్నగా తరిగిన చేమ ఆకులు- రెండు కప్పులు, పచ్చిమిర్చి ముక్కలు- మూడు స్పూన్లు, చింతపండు రసం- రెండు చెంచాలు, బెల్లం పొడి- రుచికి తగినంత, కొబ్బరి తురుము- నాలుగు చెంచాలు, వేయించిన నువ్వులు- రెండు చెంచాలు, నూనె- పావు కప్పు, తరిగిన కొత్తిమీర- రెండు స్పూన్లు, ఉప్పు- తగినంత, నీళ్లు- తగినన్ని

తయారీ విధానం:

- ఒక మూకుడులో నూనెను వేడి చేయాలి. దీనిలో చేమ ఆకులు, పచ్చిమిర్చి ముక్కలు వేయించాలి.
- ఈ మిశ్రమంలో చింతపండు రసం, బెల్లం పొడి, కొద్దిగా నీళ్లు పోసి బాగా ఉడకబెట్టాలి. కిందకు దింపి చల్లార్చాలి.
- మరో మూకుడులో కొబ్బరి తురుము, నువ్వులు దోరగా వేయించాలి. ఇవి చల్లారిన తర్వాత మిక్సీలో వేసి పొడి చేసుకోవాలి.
- ఈ పొడిలో చేమ ఆకుల మిశ్రమం, ఉప్పు వేసి ముద్దగా చేసుకోవాలి. తరిగిన కొత్తిమీర కలపాలి.

జాగ్రత్తలు:

- లేత చేమ ఆకులు రుచిగా ఉంటాయి. అయితే ఇవి ఉడకటానికి మామూలు ఆకు కూరల కన్నా ఎక్కువ సమయం పడుతుంది.
- బెల్లం బదులు పంచదార కూడా వేసుకోవచ్చు

దుస్తులపై మరకలా... వదిలించండిలా...


ఒక్కోసారి బట్టలపై అనుకోనివిధంగా మరకలు పడుతుంటాయి. సబ్బుతో ఉతికినా, వాషింగ్ మెషిన్‌లో వేసినా అవి పోవు. కొన్ని చిట్కాలు పాటించి మొండి మరకలను సైతం సులువుగా పోగొట్టుకోవచ్చు. వాటి గురించి తెలుసుకుందాం!

- బట్టలపై సిరా మరకలు పడితే వాటి మీద కొద్దిగా శానిటైజర్ లేదా పెర్ఫ్యూమ్ చల్లి దూదితో రుద్దాలి. ఒక చెంచా బేకింగ్ సోడాని నీళ్లతో తడిపి ముద్దలా చేసి ఈ మిశ్రమంతో రుద్దినా సిరా మరకలు వెంటనే పోతాయి. మరక మీద కొద్దిగా డెటాల్ వేసి అయిదు నిమిషాలు అలాగే ఉంచాలి. తరవాత టూత్ బ్రష్‌తో రుద్దితే మరక పోతుంది.
- బట్టల మీద టీ లేదా కాఫీ ఒలికి మరకలు పడుతుంటాయి. అలాంటపుడు ఒక గిన్నెలో ఒక చెంచా నిమ్మరసం, ఒక చెంచా వైట్ వెనిగర్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో మరకమీద రుద్దితే ఫలితం ఉంటుంది. మరక మీద టూత్ పేస్ట్ రాసి పది నిమిషాలు అలాగే ఉంచాలి. తరవాత వేడి నీళ్లతో కడిగి సబ్బుతో ఉతికితే మరకలు పోతాయి.
- పార్కులో కూర్చున్నపుడు లేదా తోటపనిచేసినపుడు బట్టల మీద మరకలు ఏర్పడుతుంటాయి. అర బకెట్ నీళ్లలో అయిదు చెంచాల వెనిగర్ వేసి బాగా కలపండి. ఈ నీళ్లలో బట్టలను గంటసేపు నానబెట్టి తరవాత సబ్బుతో ఉతికితే మరకలన్నీ పోతాయి. టమాటా, తుప్పు, జ్యూస్, రక్తం మరకలను కూడా ఈవిధంగానే పోగొట్టవచ్చు.
- చాక్లెట్ మరకలైనపుడు ఆ బట్టలను.... బట్టల సోడా కలిపిన నీళ్లలో అరగంటసేపు నానబెట్టి సబ్బుతో ఉతికితే చాలు.
- బట్టలను వాషింగ్ మెషిన్‌లో వేసినపుడు కొన్నిటి రంగులు మిగతా వాటికి అంటుకుంటుంటాయి. సబ్బుతో రుద్దినా ఆ మరకలు పోవు. వాటి మీద 90 శాతం ఆల్కహాల్ ఉన్న ద్రావణాన్ని చల్లి దూదితో రుద్దితే రంగుల మరకలు పోతాయి.
- రక్తం మరకలు పడినపుడు వాటి మీద హైడ్రోజన్ పెరాక్సైడ్ ద్రావణం చల్లి అరగంటసేపు ఉంచాలి. తరవాత సబ్బుతో ఉతికితే మరకలు పోతాయి.
- నూనె మరకలు పడినపుడు వాటి మీద డిష్ వాషింగ్ లిక్విడ్ లేదా బేకింగ్ సోడా చల్లి అరగంట తరవాత టూత్‌బ్రష్‌తో రుద్దితే చాలు.
- బకెట్ వేడి నీళ్లలో కొద్దిగా సర్ఫ్, కొద్దిగా బట్టల సోడా వేసి బాగా కలిపి అందులో బట్టలను నానబెట్టాలి. అరగంట తరవాత వాటిని సబ్బుతో ఉతికి ఎండలో ఆరవేస్తే తేలికపాటి మరకలన్నీ పోతాయి.



చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

నేడు ఎన్టీఆర్ 29వ వర్ధంతి



పురాణ పరిజ్ఞానంలోనూ అన్నగారు మిన్న!

'ధన, రుణ సమ్మిళితం శక్తి-తత్ఫలితం సృష్టి' అన్నది అనాదిగా జగమెరిగిన సత్యం! పాజిటివ్, నెగిటివ్ అన్నవి లేకుంటే పవర్ లేదన్న విషయం సైన్స్ కూడా ధ్రువీకరిస్తోంది. దీనిని అనుసరించే కళలు కాంతులీనాయని ప్రతీతి. రచనలోనూ ఈ విషయాన్నే స్మరిస్తూ ఓ కథలోని ప్రధాన పాత్రల్లోని తప్పొప్పులను విశదీకరిస్తూ సాగారు. వేద వ్యాస భగవానుడు కూడా అదే తీరున పంచమ వేదం మహాభారతాన్ని రచించారు. యూదు, క్రైస్తవ, ఇస్లామ్ మతస్థులు పవిత్రంగా భావించే మోజెస్ రచనలు సైతం ఇదే పంథాను అనుసరించాయని చెప్పవచ్చు. ఇవన్నీ తెలుగు చిత్రసీమలో పౌరాణికాలతో కళాఖండాలు తెరకెక్కించిన వారికి తెలియనివి కావు. అలాగే ప్రపంచంలోనే అత్యధిక పౌరాణిక చిత్రాల్లో నటించిన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావుకు కూడా ఆ పురాణపరిజ్ఞానం ఉందనే విషయాన్ని ఆయన తెరకెక్కించిన పురాణగాథలు చెప్పకనే చెబుతాయి.

● ఈ మధ్య ఎన్టీఆర్ పుట్టిన గడ్డపైనే నిల్చుని అనంతమైన అవివేకం ప్రదర్శిస్తూ కర్ణుని పాత్రను గొప్పగా చిత్రీకరించడం తప్పు అని ఇంకా ఏవేవో చెప్పారు. 'దానవీరశూర కర్ణ'లో కర్ణుడిని గొప్పగా చూపించడం వల్లే తరువాతి తరాల వారు కర్ణ పాత్రను ఎంతో ఉదాత్తంగా భావిస్తున్నారని వారి భావన! నిజానికి ఎన్టీఆర్ కంటే ముందు కూడా ఎంతోమంది కర్ణుని గొప్పతనం గురించి పౌరాణిక చిత్రాల్లో ప్రస్తావించినవారున్నారు. ఘోష యాత్ర సమయంలోనూ, గోగ్రహణ సమయాన కర్ణుడు పరాజితుడైన మాట వాస్తవమే! అయితే అదే కర్ణుడిపై దుర్యోధనునికి ఎందుకంత నమ్మకం అంటే అస్త్రశస్త్ర రచనలోనూ, గదాయుద్ధంలోనూ ప్రావీణ్యం ఉన్న జరాసంధుని సైతం కర్ణుడు నిలువరించి ఉంటాడు. అందువల్ల దుర్యోధనునికి కర్ణుడంటే అంతటి విశ్వాసం! ఇక తన ప్రాణరక్షితాలైన సహజ కవచకుండలాలను ఇంద్రునికి దానమిచ్చిన సమయంలోనే బలి, శిబి, దధీచి వంటి పుణ్యాత్ముల సరసన చేరాడు కర్ణుడు. ఇవన్నీ కాదు సాక్షాత్తు వేదవ్యాసుడే కర్ణుని గొప్పతనాన్ని వివరిస్తూ 'మహాతేజస్వి, అభిమానవంతుడు, ధార్మికోత్తముడు..' అంటూ (మహాభారతం-ఉద్యోగపర్వం 144-31)లో వర్ణించాడు. ఇలాంటి అంశాలన్నీ నటరత్న ఎన్టీఆర్‌కు తెలియనివి కావు. ప్రధాన పాత్రలోని మంచిచెడ్డలలో మంచినే ఎక్కువగా ప్రదర్శించాలన్న సంప్రదాయాన్ని అనుసరించారు ఎన్టీఆర్. ఆయనే కాదు తరవాత వెలసిన పురాణాల లక్ష్యం కూడా అదే! ఆ అష్టాదశ పురాణాలను సైతం 'మహాభారత' కర్త వేదవ్యాసులవారే అందించారు.

● అదే తీరున రామాయణ, భారత, భాగవతాలను అందులోని పాత్రలను ఆశ్రయించుకొని తరువాతి రోజుల్లో పలు రచనలు వచ్చాయి. ఇక తెలుగులో కవిత్రయం మూలభారతంలోని కొన్ని అంశాలను వదిలివేసిన సందర్భాలూ ఉన్నాయి. ఈ తీరున ఎవరికి వారు తమ స్వేచ్ఛాసృష్టితో ఆ పురాణ పాత్రలకు తమదైన రీతిలో హంగులు అద్దారు. అలా వెలసిన కథనే మనమంతా మహా కళా ఖండమని కీర్తిస్తున్న 'మాయాబజార్'(1957) చిత్ర రాజం!

● తొలి నుంచీ మన పురాణాల లక్ష్యం సామాన్యులలో సత్‌ప్రవర్తన కలుగజేయడమే! ఎన్టీఆర్ సైతం దానిని అనుసరించారు. తాను తొలిసారి స్వీయ దర్శకత్వంలో నటిస్తూ తెరకెక్కించిన 'సీతారామకళ్యాణం'లో రావణ పాత్రను అదే తీరున చిత్రీకరించారు. పరమశివభక్తుడైన రావణుడు స్త్రీ వ్యామోహంతో పతనమయ్యాడని చాటారు. ఎన్నో సున్నితాంశాలను సైతం నిశితంగా చాటిన ఎన్టీఆర్ పురాణ పరిజ్ఞానాన్ని శంకించడం అనంతమైన అజ్ఞానమే అవుతుంది. 'లవకుశ' చిత్రం ఘనవిజయం తరువాత ఆ సినిమా వెలుగు చూడటానికి కారకులైన సుందర్‌లాల్ నహతా ఎన్టీఆర్‌ను ఓ కోరిక కోరారు. హిందీలో తాను తీసే సినిమాలో శ్రీకృష్ణ పాత్ర ధరిస్తే కోటి రూపాయలు పారితోషికంగా సమర్పించుకుంటానని అన్నారు నహతా. అయినా ఎన్టీఆర్ తన పౌరాణిక పాత్రలు తెలుగు వారికే సొంతం కావాలని ఆశించి, నహతా ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించారు. తన తెలుగు జాతి అంటే ఎన్టీఆర్‌కు అంతటి అభిమానం! అలాగే తెలుగుదేశం పార్టీతో రాజకీయ ప్రవేశం చేసి సృష్టించిన చరిత్ర తెలిసిందే. ప్రజల మదిలో ఆయన నేటికీ కొలువై ఉండడానికి ఆయన పోషించిన పౌరాణిక పాత్రలు, వాటిలో చూపించిన వైవిధ్యం కారణమని చెప్పక తప్పదు. భారతీయులు పవిత్రంగా భావించే దేవతామూర్తుల పాత్రల్లో ఎన్టీఆర్ నటించలేదు, జీవించారు. అందువల్లే ఈ నాటికీ ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ జీవించే ఉన్నారు. అంతటి మహానటుణ్ణి, మహానాయకుణ్ణి కొందరు స్వార్థపరులు రాజకీయం కోసం వేలెత్తి చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే రాజకీయ ప్రయోజనాల కోసం ఉత్తరాదిన ఓ మహా స్వాప్నికుడిని హిందువు కాదంటూ ఛిద్రం చేసే ప్రయత్నం చేస్తున్నారు. అదే తీరున ఎన్టీఆర్ పేరును కూడా తమ పాలిటిక్స్‌కు ఉపయోగించుకోవాలనుకుంటే ఇక్కడ అటువంటివారి పప్పులు ఉడకవు. ఎందుకంటే తెలుగు నేలతో మమేకమైన - తెలుగు జనతతో పెనవేసుకున్న ఎన్టీఆర్ అనుబంధం అంతటి గాఢమైనది.

- కొమ్మినేని వెంకటేశ్వర రావు

నా రికార్డ్స్ అన్నీ అన్‌స్టాపబుల్

-నందమూరి బాలకృష్ణ



నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన 'డాకు మహారాజ్' చిత్రం సంక్రాంతి సందర్భంగా విడుదలై ఘన విజయం సాధించిన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో విజయోత్సవ సభను చిత్ర బృందం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ 'వరుసగా ఇది నాకు నాలుగో విజయం. నీటి సమస్య గురించి ప్రజలకు అవగాహన కలిగించిన సినిమా డాకు మహారాజ్. ఒక తెలుగు ఇంజనీర్ రాజస్థాన్ వెళ్లి, అక్కడి ప్రజల కోసం డాకుగా మారడం ఈ సినిమాలో చూశారు. ఆదరించి, అఖండమైన విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నన్ను ఎంతగానో ప్రేమించి, నాలో ఉన్న నట విశ్వరూపాన్ని ఆవిష్కరించేలా చేశాడు దర్శకుడు బాబీ. అలాగే మా నిర్మాత వంశీ గారు నా అభిమాని. ఈ సినిమాలో కొత్త బాలకృష్ణను ఆవిష్కరించాలని ఆయన కల కన్నారు. అన్ని క్రాఫ్ట్ మీద మంచి గ్రిప్ ఉన్న వంశీ.. నా అభిమాని కావడం నాకు చాలా గర్వంగా ఉంది. మన సినిమాలను చూసి ప్రశంసించే స్థాయికి తెలుగు చలన చిత్రసీమ ఎదిగింది. నా వరకు చూసుకుంటే, నా రికార్డ్స్ అన్నీ అన్ స్టాపబుల్, నా కలెక్షన్స్ అన్నీ అన్ స్టాపబుల్, నా అవార్డ్స్ అన్నీ అన్ స్టాపబుల్, నా రివార్డ్స్ అన్నీ అన్ స్టాపబుల్' అన్నారు. ఈ నెల 22న అనంతపురంలో విజయోత్సవ పండుగ నిర్వహిస్తామని బాలకృష్ణ చెప్పారు. దర్శకుడు బాబీ కొల్లి మాట్లాడుతూ,' బాలకృష్ణ ఫిల్మోగ్రఫీలో ఒక మాస్టర్ పీస్ సినిమా ఇవ్వడానికి కారణమైన మా టీమ్ అందరికీ థాంక్యూ సో మచ్. బాలకృష్ణ గారు కథను అర్థం చేసుకొని, దర్శకుడు ఏది అడిగితే అది చేస్తారు' అన్నారు. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, బాలకృష్ణ గారిని కొత్తగా చూపించాలనే ఉద్దేశంతో ఈ సినిమా చేశాము. అభిమానులు, ప్రేక్షకుల నుంచి మేము ఊహించిన దానికంటే పది రెట్లు ఎక్కువ స్పందన లభించింది. జనవరి 12న ఈ సినిమా విడుదలైతే, సంక్రాంతి పండుగ రోజుకే మా డిస్ట్రిబ్యూటర్లు సేఫ్ జోన్‌కి వెళ్లిపోయారు. అది మాకు పెద్ద సక్సెస్.' అన్నారు.

మహేశ్ ట్వీట్ చేయడం ఆనందంగా ఉంది

- వెంకటేశ్



'కష్టపడి పనిచేస్తే ఫలితం వస్తుందని నా నమ్మకం. ఆ నమ్మకాన్ని ఈ విజయం మరోసారి రుజువు చేసింది. ఇది మా విజయం కాదు, తెలుగు ప్రేక్షకులది. ఈ సినిమాను ఇంతటి సూపర్ డూపర్ హిట్ చేసిన ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నా' అని అన్నారు హీరో వెంకటేశ్. 'సంక్రాంతికి వస్తున్నాం' ఇటీవలె విడుదలై ప్రేక్షకాదరణతో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ పొంగల్ బ్లాక్‌బస్టర్ జాతర సెలబ్రేషన్స్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్ మాట్లాడుతూ 'చిత్ర పరిశ్రమలోని అనేక మంది ఫోన్ చేసి అభినందిస్తున్నారు. సినిమా చాలా నచ్చిందంటూ చిన్నోడు మహేశ్‌బాబు ట్వీట్ చేయడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు. చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ 'ఈ రోజు నాకు ఎనిమిది సక్సెస్‌లు అంటున్నారు. ప్రేక్షకుల సపోర్ట్ లేకుంటే నాకు ఏ విజయమూ దక్కేది కాదు. ఒక దర్శకుడిగా ప్రేక్షకులకు ఎంతగా రుణపడి ఉండాలో అర్థం కావడం లేదు' అన్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ 'ఈ సినిమా మేము ఊహించని మహా అద్భుతం. అనిల్, వెంకటేశ్ కాంబినేషన్‌లో సినిమా అంటే పాజిటివ్ వైబ్రేషన్. ఇది మాకు బ్లాక్ బస్టర్ పొంగల్. ఈ సంక్రాంతిని మర్చిపోలేం' అని అన్నారు. మరో నిర్మాత శిరీష్ మాట్లాడుతూ 'ఎన్టీఆర్ ఆర్ట్స్ హరికి కృతజ్ఞతలు చెప్పాలి. ఈ చిత్రం మా సమస్యలన్నింటినీ తీరుస్తుందని షూటింగ్‌లో చెప్పేవారు. ఆయన మాట నిజమైంది' అని అన్నారు.

పెద్దోడిని అభినందించిన చిన్నోడు

శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సెలబ్రేషన్స్‌కు మహేశ్ హాజరై సందడి చేశారు. వెంకటేశ్‌తో పాటు చిత్రబృందాన్ని అభినందించారు.



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి ఖేల్‌రత్న పురస్కారాలు అందుకుంటున్న మను భాకర్, ప్రవీణ్ కుమార్, హర్మన్‌ప్రీత్ సింగ్, గుకేష్

కనుల పండుగ.. క్రీడా అవార్డుల వేడుక

న్యూఢిల్లీ (ఆంధ్రజ్యోతి): క్రీడారంగంలో విశేష ప్రతిభ కనబర్చిన ఆటగాళ్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఘనంగా సత్కరించారు. శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో జాతీయ క్రీడా అవార్డుల వేడుక కన్నుల పండుగగా జరిగింది. ఇందులో భాగంగా అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డును డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ షూటర్ మను భాకర్, వరల్డ్ చెస్ చాంపియన్ గుకేశ్‌లతో పాటు హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారాలింపిక్స్ విజేత ప్రవీణ్ కుమార్ అందుకున్నారు. వీరికి సర్టిఫికెట్, మెడల్‌తో పాటు తలా రూ.25 లక్షల రివార్డు దక్కుతుంది. అలాగే 32 మంది అథ్లెట్లు అర్జున అవార్డును అందుకోగా, ఐదుగురు ద్రోణాచార్య స్వీకరించారు. తెలంగాణకు చెందిన పారా అథ్లెట్ దీప్తి జివాంజితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్ జ్యోతి యర్రాజిలకు అర్జున దక్కింది. దీప్తి అవార్డును స్వీకరించగా, జ్యోతి శిక్షణ నిమిత్తం దక్షిణాఫ్రికాలో ఉండడంతో వేడుకకు హాజరుకాలేకపోయింది. ఈ పురస్కారంతో పాటు రూ.15 లక్షల రివార్డు వీళ్లకు దక్కనుంది.

భావోద్వేగ సన్నివేశం..



అర్జున అవార్డు కోసం దశాబ్దాలుగా ఆయన పోరాటానికి ఫలితం దక్కింది. పారాలింపిక్స్‌లో దేశానికి తొలి స్వర్ణం అందించిన 80 ఏళ్ల మురళీకాంత్ పేట్కర్ చివరకు అర్జున అవార్డు (లైఫ్ టైమ్) అందుకున్నాడు. అయితే ఈ సందర్భంలో అంతటా భావోద్వేగం చోటుచేసుకుంది. 1965లో పాకిస్థాన్‌తో యుద్ధంలో పేట్కర్‌కు బుల్లెట్ గాయం తగిలి నడుం కింది భాగానికి వైకల్యం ఏర్పడింది. ఆ తర్వాత 1972 పారాలింపిక్స్ స్విమ్మింగ్‌లో అతను స్వర్ణం సాధించాడు. ఆహూతుల హర్ష ధ్వానాల మధ్య అతను చేతి కర్రల సహాయంతో అవార్డును స్వీకరించేందుకు రాగా, రాష్ట్రపతి ముందుకు వచ్చి పేట్కర్‌ను సత్కరించడం అందరినీ ఆకట్టుకుంది.

అమ్మాయిలూ.. అదరగొట్టాలి

● డిఫెండింగ్ చాంపియన్‌గా భారత్
● తొలి రోజే ఆరు మ్యాచ్‌లు
● రేపు విండీస్‌తో యువ భారత్ పోరు

నేటి నుంచి అండర్-19 మహిళల టీ20 వరల్డ్‌కప్

ఉదయం 8 గం. నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో



కౌలాలంపూర్: భారత కొత్తతరం మహిళా క్రికెటర్లు అంతర్జాతీయ వేదికపై మరోసారి సత్తా నిరూపించుకోవాలనుకుంటున్నారు. శనివారం నుంచి మలేసియాలో అండర్-19 టీ20 వరల్డ్‌కప్ ఆరంభం కాబోతోంది. 2023లో దక్షిణాఫ్రికాలో జరిగిన తొలి మెగా టోర్నీలో షఫాలీ వర్మ నేతృత్వంలోని భారత జట్టు విజేతగా నిలిచింది. ఈసారి నికీ ప్రసాద్ కెప్టెన్సీలో టీమ్ చెలరేగి రెండో టీ20 వరల్డ్ కప్‌ను సైతం ఖాతాలో వేసుకోవాలనుకుంటోంది. ఈ టోర్నీలో మొత్తం 16 జట్లు పాల్గొంటుండగా, వీటిని నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. ప్రతీ గ్రూప్ నుంచి టాప్-3 జట్లు సూపర్ సిక్స్ దశకు వెళతాయి. ఆ తర్వాత రెండు సూపర్ సిక్స్ గ్రూపుల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీస్‌లో తలపడతాయి. ఫిబ్రవరి 2న ఫైనల్ జరుగుతుంది. ఇక భారత జట్టు గ్రూప్ 'ఏ'లో ఉండగా శ్రీలంక, వెస్టిండీస్, మలేసియా ఇతర జట్లు. ఆదివారం విండీస్‌తో జరిగే పోరుతో భారత్ తమ టైటిల్ వేట ఆరంభిస్తుంది. అయితే శనివారం జరిగే టోర్నీ ప్రారంభ మ్యాచ్‌ల్లో ఆసీస్-స్కాట్లాండ్, ఇంగ్లండ్-ఐర్లాండ్, సమోవా-నైజీరియా, బంగ్లాదేశ్-నేపాల్, పాకిస్థాన్-యూఎస్ఏ, న్యూజిలాండ్-దక్షిణాఫ్రికా జట్లు తలపడతాయి.

భారత్ షెడ్యూల్

జనవరి 19	వెస్టిండీస్‌తో
జనవరి 21	మలేసియాతో
జనవరి 23	శ్రీలంకతో

మ్యాచ్‌లన్నీ మధ్యాహ్నం 12 గం. నుంచి

త్రిష మరోసారి..



గత నెలలో జరిగిన అండర్-19 ఆసియాకప్‌లో హైదరాబాదీ జి.త్రిష విశేషంగా రాణించింది. దీంతో ఆమె వరుసగా రెండోసారి ఈ మెగా టోర్నీలో చోటు దక్కించుకుంది. టాపార్డర్‌లో త్రిష దూకుడు జట్టుకు ఉపయోగపడగలదు. అలాగే స్పిన్ విభాగంలో పరునిక సిసోడియా, సోనమ్ యాదవ్, ఆయుషి శుక్లా కీలకం కానున్నారు. జట్టులో మరో ఇద్దరు తెలుగమ్మాయిలు కేసరి ధ్రుతి, షబ్నమ్‌లకు కూడా చోటు దక్కడం విశేషం.

భారత మహిళల జట్టు: నికీ ప్రసాద్ (కెప్టెన్), సానికా చాల్కే, త్రిష, కమలిని, భవిక, ఈశ్వరి, మిథిల, జోషిత, సోనమ్ యాదవ్, పరునిక, కేసరి ధ్రుతి, ఆయుషి, ఆనందిత, షబ్నమ్, వైష్ణవి.

షూటర్ ముకేష్‌కు రజతం



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): మొహాలీలో జరిగిన అఖిల భారత విశ్వవిద్యాలయాల షూటింగ్ చాంపియన్‌షిప్‌లో గుంటూరు షూటర్ ముకేష్ రజతంతో మెరిశాడు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో ముకేష్ రెండో స్థానంలో నిలిచాడు.

చెస్ పోటీలు ప్రారంభం

పెద్దాపురం (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురంలో జాతీయస్థాయి పాఠశాల చెస్ చాంపియన్‌షిప్ శుక్రవారం ఘనంగా మొదలైంది. టోర్నీని స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. ఈనెల 21 వరకు ఈ పోటీలు జరుగుతాయి.

చాంపియన్స్ ట్రోఫీకి టీమిండియా ఎంపిక నేడే

ముంబై: చాంపియన్స్ ట్రోఫీతో పాటు ఇంగ్లండ్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్ కోసం భారత జట్టును శనివారం ప్రకటించనున్నారు. 15 మందితో కూడిన ఈ ప్రాథమిక జట్టులో సెలెక్షన్ కమిటీ బుమ్రాపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఆసీస్‌తో చివరి టెస్టులో తను గాయపడిన విషయం తెలిసిందే. అలాగే, ఈనెల 22 నుంచి ఇంగ్లండ్‌తో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్‌కు కూడా జట్టును ప్రకటించనున్నారు.

స్టార్లు సాఫీగా..



సబలెంకా

ప్రీక్వార్టర్స్‌లో జొకో, అల్కారజ్, సబలెంకా, గాఫ్

ఏడో సీడ్ పెగులాకు షాక్

ఆస్ట్రేలియన్ ఓపెన్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా ఓపెన్‌లో స్టార్ ఆటగాళ్లు అంచనాలను అందుకొంటూ ముందంజ వేస్తున్నారు. పురుషుల్లో 11వ టైటిల్‌పై కన్నేసిన దిగ్గజం నొవాక్ జొకోవిచ్, నాలుగు గ్రాండ్‌స్లామ్‌ల విజేత కార్లోస్ అల్కారజ్, రెండో సీడ్ అలెగ్జాండర్ జ్వెరేవ్ ప్రీక్వార్టర్‌ఫైనల్లో అడుగుపెట్టారు. మహిళల విభాగంలో డిఫెండింగ్ చాంప్ అర్యానా సబలెంకా, మూడో సీడ్ కొకొ గాఫ్ నాలుగో రౌండ్‌లో ప్రవేశించారు. అయితే మెల్‌బోర్న్ పార్క్‌లో రెండుసార్లు విజేతగా నిలిచిన నవోమి ఒసాకా గాయంతో మూడో రౌండ్ నుంచి అర్ధంతరంగా వైదొలగింది. ఏడో సీడ్ జెస్సికా పెగులాకు అన్‌సీడెడ్ సెర్బియా క్రీడాకారిణి ఓల్గా డానిలోవిచ్ షాకిచ్చింది. గత ఏడాది సెమీఫైనలిస్ట్ గాఫ్ 6-4, 6-2తో 2021 యూఎస్ ఓపెన్ రన్నరప్ లెలా ఫెర్నాండెజ్‌ని చిత్తు చేసింది. టాప్ సీడ్ సబలెంకా కూడా 7-6 (5), 6-4తో క్లారా టాసన్‌పై గెలిచింది. ఇతర మూడో రౌండ్ మ్యాచ్‌లలో 11వ సీడ్ పౌలా బడోసా 6-4, 4-6, 6-3తో 17వ సీడ్ కోస్ట్యుక్‌ని, 14వ సీడ్ ఆండ్రీవా 6-2, 1-6, 6-2తో 23వ సీడ్ ఫ్రెచ్‌ని, 27వ సీడ్ పల్యుచెన్కోవా 6-1, 6-2తో సీగ్మండ్‌ని ఓడించి ప్రీక్వార్టర్స్‌కు చేరారు. 23 ఏళ్ల ఓల్గా డానిలోవిచ్ 7-6 (3), 6-1తో ఏడో సీడ్, యూఎస్ ఓపెన్ రన్నరప్ పెగులాపై సంచలన విజయం సాధించింది. 12వ సీడ్ ష్నీడెర్‌కు 7-6 (4), 6-7 (7), 7-5తో 18వ సీడ్ వెకిక్ షాకిచ్చింది. మరోవైపు నవోమి ఒసాకా 6-7 (7)తో టోక్యో ఒలింపిక్స్ చాంపియన్ బెలిండా బెన్సిక్‌తో తొలి సెట్‌ను కోల్పోయిన దశలో పొత్తి కడుపు నొప్పితో మ్యాచ్ నుంచి నిష్క్రమించింది. పురుషుల మూడో రౌండ్‌లో ఏడో సీడ్ జొకోవిచ్ 6-1, 6-4, 6-4తో టోమస్ మకాక్‌పై వరుస సెట్లలో విజయం సాధించాడు. అయితే రెండో సెట్‌లో జొకో శ్వాస పీల్చుకోవడంలో ఇబ్బందిపడ్డాడు. ఆపై చికిత్స తీసుకొని మ్యాచ్‌ను కొనసాగించాడు. రెండో సీడ్ జ్వెరేవ్ 6-3, 6-4, 6-4తో ఫెర్న్‌లీపై, మూడో సీడ్ అల్కారజ్ 6-2, 6-4, 6-7 (7), 6-2తో బోర్గెస్‌పై, 12వ సీడ్ టామీ పాల్ 7-6 (0), 6-2, 6-0తో కార్బలెస్‌పై విజయంతో నాలుగో రౌండ్‌కు చేరారు.

మిక్స్‌డ్‌లో బోపన్న జోడీ బోణీ

పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన భారత వెటరన్ రోహన్ బోపన్న మిక్స్‌డ్‌లో బోణీ చేశాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో బోపన్న/షుయ్ జాంగ్ (చైనా) ద్వయం 6-4, 6-4తో డోడిగ్/క్రిస్టియానాపై నెగ్గి రెండోరౌండ్ చేరింది.

సింధుకు చుక్కెదురు

● సెమీస్‌కు సాత్విక్ జోడీ
● ఇండియా ఓపెన్



న్యూఢిల్లీ: సొంతగడ్డపై టైటిల్‌తో సత్తా చాటాలనుకున్న స్టార్ షట్లర్ పీవీ సింధుకు చుక్కెదురైంది. ఇండియా ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో క్వార్టర్‌ఫైనల్లోనే వెనుదిరిగింది. కాగా, పురుషుల డబుల్స్‌లో స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ శెట్టి సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లి టోర్నీలో భారత్ ఆశలను సజీవంగా ఉంచింది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ పోరులో మాజీ చాంపియన్ సింధు 9-21, 21-19, 17-21తో పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత గ్రెగోరియా మరిస్కా (ఇండోనేసియా) చేతిలో పరాజయం పాలైంది. 2017లో ఇండియా ఓపెన్ టైటిల్ నెగ్గిన సింధు.. ఆ మరుసటి ఏడాది రన్నరప్‌గా నిలిచింది. కాగా, పురుషుల సింగిల్స్ బరిలో మిగిలిన ఏకైక ఆటగాడు కిరణ్ జార్జ్ 13-21, 19-21తో చైనా షట్లర్ వెంగ్ హాంగ్‌యాంగ్ చేతిలో ఓటమిపాలయ్యాడు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్/చిరాగ్ ద్వయం 21-10, 21-17తో కొరియా జోడీ కాంగ్ మిన్ హ్యూక్/హో జిన్‌ను చిత్తుచేసి సెమీస్ చేరింది. ఫైనల్ బెర్త్ కోసం మలేసియా జంట గో జె ఫె/ఇజుద్దీన్ కాన్‌తో సాత్విక్ ద్వయం తలపడనుంది.



సీఎం చంద్రబాబును కలిసిన హంపి

అమరావతి (ఆంధ్రజ్యోతి): ఇటీవల ప్రపంచ ర్యాపిడ్ చెస్ టైటిల్ సాధించిన తెలుగు గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ఈ సందర్భంగా హంపిని చంద్రబాబు అభినందించారు. తెలుగు రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన హంపి.. భవిష్యత్‌లో మరిన్ని టైటిళ్లు గెలవాలని సీఎం ఆకాంక్షించారు. హంపి వెంట ఆమె కుటుంబసభ్యులు కూడా ఉన్నారు.

విజయ్ హజారే టోర్నీ ఫైనల్ నేడు | కర్ణాటక X విదర్భ | మ. 1.30 నుంచి

'ఆటో' పెట్టుబడుల కేంద్రంగా భారత్

నాలుగేళ్లలో వాహన రంగంలోకి రూ.3.09 లక్షల కోట్ల ఎఫ్‌డీఐ

ఏడాదిలో 2.5 కోట్ల వాహనాల విక్రయం.. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ప్రధాని



న్యూఢిల్లీ: మొబిలిటీ రంగం భవిష్యత్తు భారత్‌దేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో గత ఏడాది రికార్డు స్థాయిలో రెండున్నర కోట్ల వాహనాలు అమ్ముడుపోయాయని, అనేక దేశాల జనాభా కన్నా మన దేశంలో కార్ల అమ్మకాలు అధికమని చెప్పారు. కేవలం నాలుగేళ్ల కాలంలో మొబిలిటీ రంగంలోకి 3,600 కోట్ల డాలర్ల (రూ.3.09 లక్షల కోట్లు) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) వచ్చాయని చెప్పారు. ఐదు రోజుల పాటు జరిగే భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ప్రదర్శనను ఢిల్లీలోని భారత మండపంలో శుక్రవారం ప్రారంభించిన సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. మొబిలిటీ (ఆటోమొబైల్) రంగంలో తన భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలనుకునే ప్రతి ఇన్వెస్టర్‌కు భారత్ అద్భుతమైన గమ్యమన్నారు. ఆటోమోటివ్ పరిశ్రమకు ఇన్నోవేషన్, టెక్నాలజీలే చోదకమని పేర్కొంటూ "ప్రపంచం కోసం దేశంలో తయారుచేయండి" అనే మంత్రంతో ముందడుగేసే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పూర్తి మద్దతు, ప్రోత్సాహం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. "మేక్ ఇన్ ఇండియా" మంత్రం ఆటోమొబైల్ రంగం వృద్ధికి ఎంతో దోహదపడిందని చెప్పారు. పీఎల్ఐ పథకాలు ఈ ప్రచారానికి కొత్త ఉత్తేజం కల్పించడంతో పాటు రూ.2.25 లక్షల కోట్ల విక్రయాలు, 1.5 లక్షల ప్రత్యక్ష ఉపాధి అవకాశాలకు బాట వేశాయని తెలిపారు. భారత్ ప్రస్తుతం ప్రపంచంలో ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థ, మూడో పెద్ద ప్రయాణికుల వాహన మార్కెట్‌గా ఉందన్నారు. అధిక సంఖ్యలో ఉన్న యువ జనాభా, పెరుగుతున్న మధ్యతరగతి జీవులు, వేగవంతమైన నగరీకరణ, ఆధునిక మౌలిక వసతుల అభివృద్ధి, అందుబాటులోకి వస్తున్న అఫర్డబుల్ వాహనాలు మొబిలిటీ మార్కెట్‌కు బలమని ఆయన అన్నారు.

వేగంగా విస్తరిస్తున్న ఈవీ మార్కెట్

దేశంలో విద్యుత్ వాహనాల (ఈవీ) మార్కెట్ వేగవంతమైన వృద్ధిని నమోదు చేస్తోందని ప్రధాని చెప్పారు. గత దశాబ్ది కాలంలో ఈవీ విక్రయాలు 640 రెట్లు పెరిగాయన్నారు. 10ఏళ్ల క్రితం ఏడాదికి 2,600 ఈవీలు అమ్ముడుపోగా గత ఏడాది ఆ సంఖ్య 16.8 లక్షలకు చేరిందన్నారు. ఈ దశాబ్ది చివరి నాటికి ఈ సంఖ్య 8 రెట్లు పెరగవచ్చని అంచనా వేశారు.

రతన్ టాటా, ఒసాము సుజుకీలకు నివాళి

ఆటోమొబైల్ దిగ్గజాలైన రతన్ టాటా, ఒసాము సుజుకీలను ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. భారత ఆటోమొబైల్ వృద్ధికి, మధ్య తరగతి ప్రజల కలల సాకారానికి వారిద్దరి సేవలు చిరస్మరణీయమన్నారు. మొత్తం భారత మొబిలిటీ రంగానికి వారిద్దరి వారసత్వం ఎల్లప్పుడూ స్ఫూర్తిని అందిస్తుందని నివాళి ఘటించారు.

మెర్సిడెస్ బెంజ్ రెండు కొత్త కార్లు



మెర్సిడెస్ బెంజ్ సరికొత్త బ్యాటరీ విద్యుత్ కారు (బీఈవీ) ఈక్యూ ఎస్ మేబాక్ ఎస్‌యూవీ 680 "నైట్ సిరీస్"ను విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూమ్ ధర రూ.2.63 కోట్లు. దీనితో పాటు మెర్సిడెస్ మేబాక్ జీఎల్ఎస్ 600 నైట్ సిరీస్ కారు కూడా విడుదల చేసింది. ఈ కారు ఎక్స్‌షోరూమ్ ధర రూ.3.71 కోట్లు. ఇవి కాకుండా కొత్తగా డెవలప్ చేసిన కాన్సెప్ట్ సీఏల్ఏ కారును ఆవిష్కరించింది.



జేఎస్‌డబ్ల్యూ ఎంజీ సైబర్‌స్టర్

జేఎస్‌డబ్ల్యూ ఎంజీ రెండు కొత్త ఈవీ మోడళ్లను ఆవిష్కరించింది. ఇందులో ఎంజీ సైబర్‌స్టర్ కారు దేశంలోని తొలి ఆల్ ఎలక్ట్రిక్ రోడ్‌స్టర్ కారు. రెండోది ఎంజీ ఎం9. ఇది మూడు వరుసలున్న తొలి విద్యుత్ లిమోసిన్ కారు. ఈ రెండు కార్లను ఈ ఏడాదే మార్కెట్లో విడుదల చేస్తారు. ఈ కార్లతో తాము యాక్సెసిబుల్ లగ్జరీ విభాగంలోకి ప్రవేశించినట్టు కంపెనీ ప్రకటించింది.

బీఎండబ్ల్యూ ఇండియా ఈవీ



జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల దిగ్గజం బీఎండబ్ల్యూ పూర్తిగా స్థానికంగా తయారు చేసిన బీఎండబ్ల్యూ ఎక్స్ 1 లాంగ్ వీల్ బేస్ ఈవీని విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూమ్ ధర రూ.49 లక్షలు. దీన్ని చెన్నై ప్లాంట్‌లో ఉత్పత్తి చేశారు. బీఎండబ్ల్యూ నుంచి పూర్తిగా దేశీయంగా తయారైన తొలి ఈవీ ఇది.



పోర్షే కొత్త విద్యుత్ ఎస్‌యూవీ

జర్మనీకి చెందిన లగ్జరీ స్పోర్ట్స్ కార్ల కంపెనీ పోర్షే సరికొత్త విద్యుత్ ఎస్‌యూవీ మకాన్, సరికొత్త హంగులతో తీర్చిదిద్దిన స్పోర్ట్ సెలూన్ టైకాన్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది. మకాన్ బీఈవీ మూడు మోడళ్లలో అందుబాటులో ఉంటుంది. ధర రూ.1.22 కోట్ల నుంచి రూ.1.69 కోట్ల మధ్యన ఉంటుంది. కొత్త హంగులతో విడుదల చేసిన టైకాన్ ధర రూ.1.89 కోట్ల నుంచి రూ.2.53 కోట్ల మధ్యన ఉంటుంది.

సుజుకీ తొలి విద్యుత్ స్కూటర్



సుజుకీ మోటార్ సైకిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తొలి విద్యుత్ స్కూటర్ ఈ-యాక్సెస్‌ను, మరో రెండు కొత్త మోడళ్లను విడుదల చేసింది. ఈ యాక్సెస్ 3.07 కిలోవాట్ల లిథియం ఐరన్ ఫాస్ఫేట్ బ్యాటరీతో వస్తుంది. ఒకసారి చార్జింగ్ చేస్తే 95 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ఇతర మోడళ్లలో జిక్సర్ ఎస్ఎఫ్ ఫ్లెక్స్ ఫ్యుయెల్ బైక్, పూర్తిగా కొత్తగా తయారుచేసిన యాక్సెస్ 125 సీసీ స్కూటర్ ఉన్నాయి.



హీరో మోటోకార్ప్

టూవీలర్ దిగ్గజం హీరో మోటోకార్ప్ నాలుగు కొత్త వాహనాలను ప్రదర్శించింది. ఎక్స్‌ట్రీమ్ 250 ఆర్ ద్వారా 250 సీసీ వాహనాల విభాగంలోకి తొలిసారిగా ప్రవేశించింది. అలాగే ఎక్స్‌పల్స్ 210 బైక్, జూమ్ 125, జూమ్ 160 స్కూటర్లు కూడా ప్రదర్శించిన వాహనాల్లో ఉన్నాయి. ఈ వాహనాలన్నింటి బుకింగ్స్ ఫిబ్రవరిలో ప్రారంభమవుతాయి. మార్చి నుంచి వాహనాల డెలివరీ ప్రారంభిస్తారు.

బిజినెస్

విప్రో లాభంలో 24 శాతం వృద్ధి

క్యూ3లో రూ.3,354 కోట్లుగా నమోదు

ఒక్కో షేరుకు రూ.6 మధ్యంతర డివిడెండ్

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికానికి (క్యూ3) విప్రో ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 24.4 శాతం వృద్ధితో రూ.3,354 కోట్లకు చేరుకుంది. సమీక్షా కాలానికి కంపెనీ ఆదాయం కేవలం 0.5 శాతం పెరిగి రూ.22,319 కోట్లుగా నమోదైంది. ఈ మార్చితో ముగియనున్న నాలుగో త్రైమాసికం(క్యూ4)లో ఐటీ సేవల ద్వారా సమకూరే ఆదాయం 260.2-265.5 కోట్ల డాలర్ల స్థాయిలో ఉండవచ్చని విప్రో అంచనా వేసింది. క్యూ3తో పోలిస్తే క్యూ4లో ఐటీ సేవల ఆదాయ వృద్ధి మైనస్ 1 శాతం నుంచి ఒక శాతం శ్రేణిలో ఉండవచ్చని అంచనా. కాగా, ఈ ఆర్థిక సంవత్సరానికి గాను వాటాదారులకు ఒక్కో షేరు కు రూ.6 మధ్యంతర డివిడెండ్ చెల్లించనుంది.

12,000 నియామకాలు

వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో ప్రాంగణ నియామకాల (క్యాంపస్ హైరింగ్) ద్వారా 10,000-12,000 మంది ఫ్రెషర్లను ఉద్యోగంలో చేర్చుకోనున్నట్లు విప్రో వెల్లడించింది. కాగా డిసెంబరు త్రైమాసికంలో ఉద్యోగుల సంఖ్య 1,157 తగ్గి 2,32,732కు పరిమితమైంది.


కస్టమర్లకు కాల్ చేసేందుకు '1600xx' సిరీస్‌నే ఉపయోగించండి

బ్యాంకులను కోరిన ఆర్‌బీఐ

ముంబై: బ్యాంకింగ్ రంగంలో పెరుగుతున్న ఆర్థిక మోసాలను నిరోధించేందుకు ఆర్‌బీఐ మరో నిర్ణయం తీసుకుంది. వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌ల ద్వారా జరుగుతున్న ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు లావాదేవీల విషయమై ఖాతాదారులకు కాల్ చేసేందుకు '1600XX' సిరీస్ నంబర్లను మాత్రమే ఉపయోగించాలని బ్యాంకులను ఆర్‌బీఐ కోరింది. అలాగే, ప్రచార అవసరాల కోసం '140XX' సిరీస్ నంబర్లను మాత్రమే వినియోగించాలని నిర్దేశించింది. అంతేకాదు, బ్యాంకులు, ఇతర నియంత్రిత సంస్థలు తమ కస్టమర్ల డేటాబేస్‌ను పర్యవేక్షించడంతో పాటు ఎప్పటికప్పుడు ప్రక్షాళన చేస్తుండాలని సూచించింది. మార్చి31 నాటికి ఈ ఆదేశాలను అమలు చేయాలని స్పష్టం చేసింది.

అకౌంట్లు, లాకర్లకు నామినీలుండాల్సిందే: మరణించిన ఖాతాదారు కుటుంబ సభ్యులు లేదా సంబంధీకులకు క్లెయిమ్ సెటిల్‌మెంట్‌ను వేగవంతం చేసేందుకు అన్ని ఖాతాలు, లాకర్లకు నామినీ వివరాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్త పడాలని బ్యాంకులకు ఆర్‌బీఐ సూచించింది. ప్రస్తుత, కొత్త డిపాజిట్ అకౌంట్లు, సేఫ్టీ లాకర్లకు నామినీలను నిర్ధారించాలని కోరింది.

మారుతి ఈ-విటారా



దేశీయ కార్ల దిగ్గజం మారుతి సుజుకీ తొలి బ్యాటరీ విద్యుత్ కారు ఈ-విటారాను ఆవిష్కరించింది. ఈ కారు 49 కిలోవాట్లు, 61 కిలోవాట్ల బ్యాటరీ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది. ఒకసారి చార్జింగ్ చేస్తే 500 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. దీన్ని భారత్‌లోనే ఉత్పత్తి చేసి 100 దేశాలకు ఎగుమతి చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మోడల్‌కు భారత్‌ను ప్రపంచ ఉత్పత్తి కేంద్రంగా చేయాలనుకుంటున్నట్లు కంపెనీ డైరెక్టర్, ప్రెసిడెంట్ తోషిహిరో సుజుకీ తెలిపారు.

మూడు రోజుల ర్యాలీకి బ్రేక్

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లో మూడు రోజుల వరుస ర్యాలీకి తెరపడింది. ఐటీ, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగ షేర్లలో అమ్మకాల కారణంగా ప్రామాణిక సూచీలు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, గరిష్ఠ స్థాయి ముడిచమురు ధరలు సైతం ట్రేడింగ్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేశాయి. సెన్సెక్స్ ఒక దశలో 780 పాయింట్ల మేర పతనమైనప్పటికీ, మళ్లీ కాస్త కోలుకుంది. చివరికి సూచీ 423.49 పాయింట్ల నష్టంతో 76,619.33 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 108.60 పాయింట్లు కోల్పోయి 23,203.20 వద్ద క్లోజైంది.

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	112	విజయవాడ	131
వరంగల్	112	గుంటూరు	130
కరీంనగర్	112	ఒంగోలు	130
మహబూబ్‌నగర్	112	చిత్తూరు	104
కర్నూలు	112	నెల్లూరు	109
విశాఖపట్నం	127	అనంతపురం	109
గోదావరి	131		

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

18వ తేదీ			
హైదరాబాద్	475	విజయవాడ	500
వరంగల్	477	గోదావరి	495
చిత్తూరు	503	విశాఖపట్నం	500
		దజను గుడ్లు రూ. 72	

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	81,270 ▲	74,500 ▲	1,04,000 ▲
విజయవాడ	81,820 ▲	77,000 ▲	93,500 ▲
విశాఖపట్నం	79,290 ▲	72,680 ▲	91,760 ▼
రాజమండ్రి	84,270 ▲	74,500 ▲	91,700 ▲
ప్రొద్దుటూరు	80,350 ▲	74,400 ▲	93,500 ▼
ముంబై	79,239 ▲	72,583 ▲	90,820 ▼

Printed and published by **Koganti Venkata Seshagiri Rao**, on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and published at " Aamoda Press ", Etcherla Village, , Etcherla Mandal, Srikakulam Dist., A.P.,Pin 532410., Tel. No. 08942-281993, Tele./Fax : 08942-281996, Editor : **N.Rahul Kumar**, RNI No. APTEL/2004/11741, **Managing Director : Vemuri Radha Krishna**, Founder: **K.L.N.Prasad**.